RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 254 పేజీలు : 8 వెల: రూ : 2 ఆదివారం ,28 - జనవరి 2024

బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ విభాగాల సమీక్షలో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు సీఎం. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పా-ఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులకు సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు. ఒక్కో స్కూల్

త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు సీఎం. శనివారం

నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు.ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి

ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు. మహాత్మ జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ను మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్ ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలన్నారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్ లో మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపడుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు సీఎం. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ విభాగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలలకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులకు సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు. ఒక్కో స్కూల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అన్నారు.ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు. మహాత్మ జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్ ను మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మంది అర్హులైన విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని అన్నారు. విదేశాల్లో ఉన్న యూనివర్సిటీల ర్యాంకింగ్ ల ఆధారంగా టాప్ యూనివర్సిటీలను గుర్తించి ఫ్రేమ్ వర్క్ తయారు చేయాలన్నారు. వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్ లో మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

## క్షిపణి దాడికి గురైన ట్యాంకర్‌లో మంటలు.. సహాయం కోసం ఐఎన్ఎస్ విశాఖపట్నం



న్యూఢిల్లీ: క్షిపణి దాడికి గురైన ట్యాంకర్ షిప్‌లో మంటలు చెలరేగాయి. భారతీయ సిబ్బంది ఉన్న ఆ నౌక సహాయం కోరగా ఇండియన్ నేవీ స్పందించింది. రెస్క్యూ కోసం ఐఎన్ఎస్ విశాఖపట్నం యుద్ధ నౌకను పంపింది. జనవరి 26 రాత్రి గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో బ్రిటిష్ చమురు ట్యాంకర్ ఎంవీ మార్లిన్ లువాండాపై హౌతీలు క్షిపణులతో దాడి చేశారు. దీంతో ఆ ట్యాంకర్ షిప్‌లో మంటలు చెలరేగాయి. అందులో 22 మంది భారతీయ, ఒక బంగ్లాదేశ్ సిబ్బంది ఉన్నారు. కాగా, బ్రిటిష్ చమురు ట్యాంకర్ ఎంవీ మార్లిన్ లువాండా అత్యవసర ఎస్ఓఎస్ సందేశం పంపింది. భారత నౌకాదళం దీనికి స్పందించింది. సహాయం, రెస్క్యూ కోసం గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ విశాఖపట్నం యుద్ధ నౌకను ఆ షిప్ వద్దకు పంపింది. నౌకా బృందాలు మంటలను ఆర్పేందుకు, అందులోని సిబ్బందిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని ఇండియన్ నేవీ తెలిపింది. దాడుల నుంచి కార్గో షిప్‌లను రక్షించేందుకు భారతీ-య నౌకాదళం కట్టుబడి ఉందని ఒక ప్రకటనలో పేర్కొంది.

## చరిత్ర సృష్టించిన రోహన్ బోపన్న..

### ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఘన విజయం.. ఖాతాలో తొలి గ్రాండ్ స్లామ్



ఏళ్ల రోహన్ బోపన్న తన వయస్సును ఈ టోర్నమెంట్‌పై ప్రభావితం చేయనివ్వలేదు. సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో కూడా, అతను తన భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి థామస్ మచక్, జాంగ్ జిన్‌జెన్‌ల జోడీని ఓడించారు. గురువారం జరిగిన ఈ సెమీ ఫైనల్ మ్యాచ్ దాదాపు 2 గంటల పాటు సాగింది. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో బోపన్న-మాథ్యూ జోడీ 6-3, 3-6, 7-6 (10-7)తో విజయం సాధించారు.రెండు జోడీల మధ్య గట్టి పోటీ నెలకొంది. తొలి సెట్‌లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 7-6తో సిమోన్ బొలెల్లి-ఆండ్రియా వవసోరిపై విజయం సాధించారు. ఆ తర్వాత రెండో సెట్‌లోనూ బోపన్న ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శించారు. రెండో సెట్‌లో ఇటలీ ఆటగాళ్లు 7-5తో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఎబ్డెన్, బోపన్న జంటకు ఇది చారిత్రాత్మక క్షణం. ఎందుకంటే ఇది జట్టుగా వారి మొదటి టైటిల్. అదే సమయంలో, బోపన్న కూడా ఈ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్న అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు.

## కులగణనపై స్పందించిన పవన్ కళ్యాణ్



జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీతో పొత్తులో ఉన్న విషయం తెలిసిందే. అయితే మరో రెండు నెలల్లో ఏపీలో ఎన్నికలు ఉన్న వేళ అధికారపార్టీపై పలు కీలక విమర్శలు, ఆరోపణలు చేస్తూ ముందుకు సాగుతున్నారు జనసేనాని. ఈ క్రమంలోనే ఏపీలో కులగణన ప్రక్రియ పొలిటికల్ విమర్శలకు దారితీసింది. ఏపీలో జరుగుతున్న కుల గణనను తప్పుబట్టారు జనసేనపార్టీ అధినేత. కులగణన ప్రక్రియపై పవన్ కళ్యాణ్ పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ కుల గణన ఎందుకు అని ప్రశ్నించారు. మొత్తం 12 ప్రశ్నలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈమేరకు సీఎం జగన్ కు లేఖ రాశారు పవన్. కులగణన చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్నారు. ప్రక్రియకు కారణాలు వివరిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేయలేదు? ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత గోప్యత, భద్రత, స్వేచ్ఛను హరించడం కాదా? అని ప్రశ్నించారు. ఈమేరకు ఎక్స్ లో ఏపీ సీఎం జగన్‌కి.. పీఎంవోకు ట్యాగ్ చేశారు పవన్. బిహార్ ప్రభుత్వం చేసిన కులగణనపై సుప్రీంకోర్టు తీర్పు రాకముందే మీ స్వీయ ప్రయోజనాలకు ఎందుకు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు? అని క్వశ్చన్ చేశారు పవన్

## ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు..అర్జునుడు - జగన్



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎన్నికల సమరానికి క్యాడర్‌ను సిద్ధం చేస్తూ.. సమరశంఖం పూరించారు వైఎస్ జగన్. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడిలా పోరాడుతున్న తనకు.. అండగా నిలవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. భీమిలి వేదికగా జరిగిన సిద్ధం సభకు తరలివచ్చిన ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలకు..175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కర్తవ్యబోధ చేశారు.. వైసీపీ అధినేత. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తున్నామని..ప్రభుత్వం చేసిన మంచి పనులే మనల్ని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. ఈ యుద్ధంలో 175కి 175 సీట్లు గెలుపే మన లక్ష్యమన్నారు. దేవుడి దయ..ప్రజల మద్దతు ఉన్నంత కాలం ఎవరికీ బెదరనని చెప్పుకొచ్చారు ఓవైపు 56 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూనే.. టీడీపీ, జనసేన కూటమిపై విమర్శల బాణాలు సంధించారు..సీఎం జగన్. చంద్రబాబుకు ఒంటరిగా పోటీచేసే ధైర్యం లేక..దత్తపుత్రుడితో పాటు ఇతరుల కోసం వెంపర్లాడుతున్నారని ఆరోపించారు. : చంద్రబాబుకు 175 స్థానాల్లో పోటీకి అభ్యర్థులు కూడా లేరని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన వర్గాలే తనకు స్టార్ క్యాంపెయినరని చెపా-ప్రరు జగన్. కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా ఏ గ్రామానికి వెళ్లినా వైసీపీ ప్రభుత్వం, జగన్ మార్క్ పాలన కనిపిస్తుందని చెప్పారు. లంచాలు, వివక్షతకు తావు లేకుండా పథకాలు, పాలన అందిస్తున్నామని జగన్ చెప్పుకొచ్చారు. వైసీపీది వయసుతో పాటుగా మనసు, భవిష్యత్ ఉన్న పార్టీగా జగన్ పేర్కొన్నారు.వచ్చే రెండు నెలలు రాష్ట్రంలో జరిగేది యుద్ధమేనన్నారు.. సీఎం జగన్. నేతలు, కార్యకర్తలు సైన్యంగా పని చేయాలని చెప్పారు. ఓవైపు ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. సోషల్‌మీడియాలో ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని నిర్దేశించారు. మొత్తానికి మొదటి సిద్ధం సభతోనే క్యాడర్‌లో జోష్ పెంచారు వైసీపీ వైసీపీ అధినేత.

# తొర్రూరు (జె) పాఠశాలకు వస్తువుల వితరణ



పాలకుర్తి,జనవరి 27(వాస్తవ తెలంగాణ):75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని తొర్రూరు (జే) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావాల్సిన వస్తువులను గ్రామ సర్పంచ్ , ఎంపీటీసీ, హైదరాబాద్ కు చెందిన దాతలు శుక్రవారం అందజేశారు. గ్రామ సర్పంచ్ నాయిని మల్లా రెడ్డి పాఠశాల కు ఫర్నీచర్ నిమిత్తం ఐదువేల రూపాయలు, గ్రామ ఎంపీటీసీ మడిపల్ల కౌసల్య- సోమయ్య దంపతులు ఫర్నీచర్ నిమిత్తము ఏడువేల ఐదువందల రూపాయలు,హైదరాబాద్ కు చెందిన పజ్జూరి నర్సింహులు -పంకజ దంపతులు పన్నెండు వేల రూపాయల విలువైన ఇరవై చిన్న ప్లాస్టిక్ కుర్చీలు ఆరు ఇనుప బెంచీలు బహుకరించారు. వారికి పాఠశాల , ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్,ఎస్మెమ్సీ ఛైర్మన్ లు రాములు, భాగ్య, ఉపాద్యాయ బృందం కమలాకర్ రెడ్డి, ఉమ, కృష్ణవేణి, రమేష్, భగవాన్ రెడ్డి, సంధ్యారాణి,తులసి, సునీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయండి: ఎమ్మెల్యే బీఎల్ఆర్



ఉప్పల్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శనివారం కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పార్టీ పరిస్థితిని ఎమ్మెల్యే సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ లభించిందని, పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీని మరింత పెంచే దిశగా కృషి చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఉప్పల్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సుమలాల్ సత్కరించిన హబ్సిగూడ గిరిజన నాయకులు



హబ్సిగూడ, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ): పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత కేతావత్ సొమ్మలాల్ ను హబ్సిగూడ గిరిజన నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఉప్పల్ వెలుగుట్ట (అనంతగిరి)ఆలయ,వ్యవస్థాపకులు కీ:శే,ధనవత్ కిష్టు (కృష్ణ నాయక్) కుమారుడు,సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చెర్మెన్,హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్-సెక్రటరీ,ధనవత్ ధర్మేందర్ నాయక్(ధర్మా), లు పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమలాల్ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేతావత్ సొమ్మలాల్ కు పద్మశ్రీ అవార్డు రావడం బంజారా జాతికే చాలా గర్వంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్,జనరల్-సెక్రటరీ వాసు నాయక్, హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు సుమన్,రవి,దేవిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# గోపాల్ రెడ్డి నగర్ లో సీసీ కెమేరాలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమేరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని



ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లడుతూ సీసీ కెమేరాల వలన మన ఇంటిని , ఆఫీస్, కాలనీలలో ఎర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతా నిఘా పెంచుకోవచ్చని వెల్లడించారు. ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు నవీన్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ హేమ లత ,



చేర్మెన్ శ్రీహరి, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించండి

**-జీహెచ్ఎంసీ కమిషనర్ను కోరిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ ను పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు .నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన పనులు, కేటాయించాల్సిన నిధుల గురించి చర్చించారు. నియోజకవర్గంలోని కాలనీలు, మురికివాడలలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు, స్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి, చెరువులు సుందరీకరణ, పరిరక్షణ, నాలాల అభివృద్ధి, పరిరక్షణకు తదితర సమస్యలు, నిధుల కేటాయింపు గురించి కమిషనర్ దృష్టికి పరమేశ్వర్ రెడ్డి తీసుకెళ్లడం జరిగింది. ఈ పనులకు కావాల్సిన నిధులను కేటాయించి పనులను చేపట్టాలని కోరారు. ఇప్పటికే పెండింగ్ ఉన్న పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేలా చూడాలన్నారు. పరమేశ్వర్ రెడ్డి అడిగిన అంశాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

# ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్ లో పాల్గొన్న బిల్ల కంటి రిధీ





**-బెస్ట్ ఎన్ సి సి క్యాండెట్ గా గుర్తింపు**

ఉప్పల్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిల్ల కంటి చిన్న కూతురు బిల్ల కంటి రిధీ ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఢిల్లీలో జరిగిన 57వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు, పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిల్లా కంటి రిధి బద్రుక కాలేజీకి చెందిన విద్యార్థిని, సికింద్రాబాద్ ఎన్.సి.సి. నుంచి ఆరు మాసాలు క్యాంపులో పాల్గొని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ఎన్ సి సి ఢిల్లీలో జరిగే పెరేడ్ కు ఎంపికైంది. ఢిల్లీలో జరిగిన పరేడ్లో పాల్గొన్న బిల్లా కంటి రిధి ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు అందుకుంది. బెస్ట్ ఎన్ సి.సి. క్యాండెట్ గా గుర్తింపు తెచ్చి ఉప్పల్

# రోడ్డు పక్కన ఉన్న షెటర్స్ ని తొలగించండి

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఎల్లారెడ్డి గూడ గ్రామ ప్రజల వినతి పత్రం**

కాప్రా, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడ సమీపంలోని దాబా గార్డెన్ బ్రిడ్జి వద్ద అక్రమంగా నిర్మించిన షెటర్స్ ని తొలగించి రోడ్డు వేయించాలని ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ని గ్రామ సేవా సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా వేసిన డాబా గార్డెన్ బ్రిడ్జి వద్ద నుండి ఎల్లారెడ్డి గూడ కు వచ్చే దారి విషయంలో అక్రమంగా ఉన్న షెటర్స్ తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , గ్రామ సేవా సంఘం



ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతపూర్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ): అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు అధికారులకు సూచించారు. శనివారం లక్ష్మీ శ్రీకాంత్ కాలనీ పరిధిలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కాల్వ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను కార్పొరేటర్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. కార్పొరేటర్ గతంలో కాలనీవాసులకు ఇచ్చిన హామీ ప్రకారం కాల్వ పై బ్రిడ్జి నిర్మాణపు పనులను పూర్తి చేస్తున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఈ. ఈ. నాగేందర్, డి. ఈ. నాగమణి, ఏఈ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి





**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి విన్నవించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ): రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి విషయమై వివరించారు. నియోజకవర్గంలో చేపట్టవలసిన రోడ్ల విషయమై మంత్రి దృష్టికి బండారి లక్ష్మారెడ్డి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధానమైన రోడ్లు విస్తరించిన ప్రాంతాల్లో తిరిగి రోడ్లు వేయాలని కోరారు. ముఖ్యంగా ఉప్పల్ నల్లచెరువు నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు కారిడార్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పు పనులు నత్తనడక నడుస్తున్నాయని పనులు పూర్తయిన ప్రాంతంలో రోడ్లు వేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ పంకజ్ జీ ని కలిసిన ఉప్పల్ వీహెచ్ పి నాయకులు



ఉప్పల్, జనవరి 27 ( వాస్తవ తెలంగాణ ):రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖ్ అయోధ్య పంకజ్ జీ ని ఉప్పల్ విశ్వహిందూ పరిషత్ నాయకులు అయోధ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు. పంకజ్ జి నీ కలిసి న వారిలో నాయని బూచిరెడ్డి , మర్నేని ఫణీందర్ , శివ శంకర్ , గాజుల జాంగా రెడ్డి , లక్ష్మీనారాయణ , సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో అయోధ్య మందిరం పూర్తయిందని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

# ఉదయగిరి లో ఘనంగా ఎలక్ట్రిషన్ ప్లంబర్ డే వేడుకలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని పట్టణానికి చెందిన ఎలక్ట్రిషన్ ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పట్నంలోని ర్యాలీ నిర్వహించారు అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ బల్బును కనుగొన్న థామస్ ఆల్వా ఎడిషన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు




# ఉదయగిరి మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం




ఉదయగిరి మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశంఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో సర్వసభ సమావేశం మండల అధ్యక్షురాలు మూలి పద్మజ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది వాళ్ళు శాఖల అధికారులతో సమీక సమావేశం జరిగింది అధ్యక్షురాలు మాట్లాడుతూ ఇప్పటికే మండల అభివృద్ధికి ఎంపీపీ నిధులతో పాటు తన సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అక్కి భాస్కర్ రెడ్డి ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్ల నిర్మాణం కోసం రూ 9 కోట్లు చక్రధర్ రావు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గం లోని రోడ్ల నిర్మాణం కొరకు తొమ్మిది కోట్ల రూపాయలు పనులకు టెండర్లు పూర్తయ్యాయని ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చక్రధర్ రావు తెలిపారు నందవరం కోడలి నుంచి 16 కిలోమీటర్ల వరకు ఆరు కోట్లు ఆదిమూర్తి పురం నుంచి గొల్లవారి పల్లి రోడ్డు వరకు మూడు కోట్లకు టెండర్లు పూర్తిచేసుకుని అగ్రిమెంట్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు

# "రా కదిలి రా" సభను విజయవంతం చేయండి

**టిడిపి మండల అధ్యక్షులు రావి లక్ష్మి నర్సారెడ్డి పిలుపు**



చేజర్ల జనవరి 27 (వాస్తవ తెలంగాణ ప్రతినిది)నెల్లూరు నగరంలోని శ్రీ వేణు గోపాల స్వామి కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జరగనున్న రా కదిలి రా సభను విజయవంతం చేయాలని చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండల అధ్యక్షులు రావి లక్ష్మి నర్సారెడ్డి శనివారం పిలుపునిచ్చారు.ఈ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని పేర్కొన్నారు.కావున మండలంలోని అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అలాగే జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని కోరారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అలాగే తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ఈ మూడు మాసాలు సైనికులు లాగా అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు.రా కదలిరా సభను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కృష్ణం పల్లి లో సిసి రోడ్లకు శంకుస్థాపన



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం పరిధిలోని కృష్ణం పల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సర్పంచ్ అక్కి ప్రమీల ఎంపీడీవో డి ఈశ్వరమ్మ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కృష్ణంపల్లిలో ఎంపీపీనిధుల ద్వారా 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు మూలి వినయ్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి రమణారెడ్డి కృష్ణారెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అరాచకాలు, అవినీతి, దౌర్జన్యాలు చేసేవారు కావాలో....?

**సంక్షేమం, సుపరిపాలన, అభివృద్దే లక్ష్యంగా పనిచేసే వారు కావాలో ప్రజలు ఆలోచించాలి ఎంపీ ఆదాల**

**రూ.45 లక్షలతో రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రానున్న ఎన్నికల్లో అరాచకాలు, అవినీతి, దౌర్జన్యాలు చేసేవారు కావాలో...? ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన అందించి, అభివృద్దే లక్ష్యంగా పనిచేసే వ్యక్తులు కావాలోలి ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కొండాయిపాలెం సచివాలయం 4 పరిధిలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శనివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్ ఇన్చార్జి తాళ్లూరు సురేష్ బాబు అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమానికి నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతిజయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూ. 45 లక్షలతో నాలుగు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఇప్పటివరకు 20వ డివిజన్లో రూ 8.80 కోట్లతో వివిధ అభివృద్ధి నిర్మాణ పనులను చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతతోపాటు, సముచిత గౌరవాన్ని ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని ఎంపీ ఆదాల చెప్పారు. పెద్ద సంఖ్యలో సంక్షేమ ఫలాల ఫలితాలు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమచేసి మహిళ సాధికారతకు అర్థం చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ప్రజలందరు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రస్తుతం ఏ ప్రాంతంలో కూడా అశాంతి, అరాచకాలు, దౌర్జన్యాలు లేకుండా పోయాయని, తద్వారా వివరాలు నియోజకవర్గం నేడు ప్రశాంత వాతావరణంలో పరిపాలన సాగుతున్న విషయాన్ని ప్రజలందరూ ఒక్కసారి



గమనించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ ఇన్చార్జి, శ్రీఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాస రావు, క్లస్టర్ - వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ విభాగం జాయింట్ సెక్రెటరీ పద్మజ యాదవ్, జిల్లా మహిళా విభాగం సెక్రటరీ రమాదేవి, స్థానిక వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, చంటి, రాజారెడ్డి, దామోదర్ రెడ్డి, రాజా, రసూల్, కావలి రాజా, కట్ట ఏడుకొండలు, వెంకటేశ్వర్ రెడ్డి, సరళమ్మ, ప్రసన్నమ్మ, సువార్తమ్మ, కుమారమ్మ తదితరులతోపాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ మొబీనా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు మోయల్ల గౌరీ, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, ఐరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, వేలూరు శంకర్ రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, మైపాడు అల్లాబక్షు పఠాన్ అస్లాం, బెల్లంకొండ వెంకయ్య తదితరులతోపాటు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

# జనవరి 26 జాతీయ పండగేనా!

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :26 జనవరి అనగానే పిల్లల్లో ఒక ఆనందం. చక్కని స్కూలు డ్రెస్‌లు వేసుకొని ఉదయం 5 గం ||లకే తయారై స్కూలుకు పరిగెత్తాలని ఉత్సాహం. స్కూలు నుండి రెండు వరుసలుగా బారులు తీరి జెండాలు చేతబట్టి ఊరేగింపుగా బయలుదేరడం, 'భారత మాతాకి జై', 'భారత రాజ్యాంగానికి జై' అంటూ నినాదాలతో ఉత్సాహంగా సాగిపోతుంటారు. అందరికీ ఇది చిన్ననాటి ఉత్సాహవంతమైన జ్ఞాపకం. 26 జనవరి ప్రాధాన్యత ఏమిటో అప్పుడు అర్థం కాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పరిపాలన, మన న్యాయ వ్యవస్థ, మన రాజకీయ ప్రతినిధులు, చట్టసభలు ఎలా ఉండాలో పౌరుల హక్కులు, బాధ్యతలు ఏమిటో అని నిర్ణయించుకొని అమలులోకి తెచ్చుకున్న రోజు జనవరి 26, 1950. స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, అందరికీ ఒకే ఓటు, కుల వివక్ష, మత వివక్ష, ప్రాంతీయ వివక్ష, జాతుల వివక్ష మొదలైనవాటన్నిటినీ తొలగించుకొని నూతన సమాజంగా రూపుదిద్దుకోవడానికి రాజ్యాంగబద్ధంగా కృషి చేయాలని నిర్ణయించుకున్న రోజు. అలా ఇవాళ అందరం సమస్త హక్కులు కోరడానికి, కుల వివక్ష, వర్గ వివక్ష, వర్ణ వివక్ష, మత వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి భారత రాజ్యాంగమే పునాది.ఇలా 26 జనవరి 1950 నుండి భారత రాజ్యాంగం ఛత్రఛాయలో భారత ప్రజలు జీవిస్తున్నారు. అందువల్ల పౌరులందరూ రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. తమ హక్కులేమిటో, కర్తవ్యాలేమిటో తెలుసుకోవడం అవసరం.భారత రాజ్యాంగంలో మెుత్తం 395 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇందులో ప్రతి ఒక్కరికీ అవసరమైనవి సంక్షిప్తంగా పేర్కొన్నాను. ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి? ఎలా పని చేస్తున్నాయి? ఓటు హక్కు ద్వారానే ఈ మొత్తం పరిపాలన వ్యవస్థ ఎలా నిర్దేశించబడుతున్నదో రాజ్యాం గం చదివితే తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులను రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, లోక్‌సభ, శాసనసభ సభ్యులను, సర్పంచ్ దాకా మొదలైన అందరినీ కనిపెంచుతున్న తల్లిదండ్రులు పౌరులే అనే విషయం అర్థం చేసుకోవాలి.రాజ్యాంగాన్ని మనం కరదీపికగా ఈ సమాజాన్ని సామాజిక సంస్కరణ, ఆధునిక అభివృద్ధిని, అందులో సమానమైన వాటాను సాధించుకోవడం అవసరం. అడగనిదే అమ్మైనా పెట్టదు. అంగట్లో ఉన్నంత మాత్రాన అన్ని మన నోట్లోకిరావు. రాజ్యాంగంలో ఉన్నంత మాత్రాన మనకు అందుబాటులోకి రావు. మనం వాటి కోసం డిమాండు చేసి, ఉద్యమించి సాధించుకున్నప్పుడే మన అందుబాటులోకి వస్తాయి. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలోనే మన వివేచన, దక్షత, సామర్థ్యం దాగి ఉంది. మనం ఎలాంటి వారిని ఎన్నుకుంటే అలాంటి పరిపాలనే ఉంటుంది. ఎన్నికల ప్రణాళికలో ఎన్నో చెప్తారు. వాటిని ఆచరించకపోవచ్చు. అందువల్ల వాటి కోసం ఉద్యమించడం అవసరం. అందుకు రాజ్యాంగంలోని హక్కులేమిటో తెలుసుకోవడం అవసరం. ప్రతి ఒక్కరికీ అవసరమైన మేరకు ఈ చిన్న పుస్తకంలో పొందుపరిచాను. బిసి కమిషన్ ఛైర్మన్‌గా రాసిన 'బిసి నోట్‌బుక్' నుండి ముఖ్యమైన అంశాలను సంక్షిప్తీకరించి పొందుపరచడం జరిగింది.26 జనవరి 1950కి ముందు మనుషులందరూ సమానం కాదు భారత రాజ్యాంగం విశిష్టతను ఒబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు సరిగ్గా గుర్తించడం లేదు. భారత రాజ్యాంగం మనుషులందరినీ సమానం చేసింది. 'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికి ఒకే విలువ, ఒకే ఓటు) అని స్థిరపర్చింది. 26 జనవరి 1950 నుంచి భారత రాజ్యాంగం ద్వారా ఇది తాత్విక భూమికగా నిలిచింది. దాంతో రాజ్యాంగబద్ధంగా మనుషులందరూ సమానమయ్యారు. అంతకు ముందు మనుషులందరూ సమానులు కారు. విభిన్న కులాలుగా, వర్ణాలుగా, వర్గాలుగా, తెగలుగా, జాతులుగా అనేక అసమానతలకు, వివక్షలకు, వెలివేత లకు, పీడనలకు, అణచివేతలకు గురయ్యే తత్వశాస్త్రాలు, పురాణ ఇతిహాసాలు, మనుస్మృతి, బ్రాహ్మణీయ శాస్త్రాలు, రామాయణం, మహాభారతాలు మొదలైనవి వర్ణ, కుల వ్యవస్థల అసమానతలకు పునాదిగా నిలిచాయి. వాటన్నిటినీ పూర్వపక్షం చేస్తూ ఆధునిక సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగం ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగంగా ముందుకు వచ్చిన రోజు 26 జనవరి 1950. పరస్పరం అంగీకారంతో సాధించిన విజయాలే భారత రాజ్యాంగం. అందులో వాయిస్ గ్రూపుగా ఉన్నవారు, అందులో లేనివారిని కూడా పట్టించుకున్నారు. మహిళలు, బాలలు లేకపోయినప్పటికీ వారి గురించి పట్టించుకున్నారు. ఒబిసిలు బలమైన వాయిస్ ఇవ్వగలిగినవారు ఎవరూ లేకపోయినప్పటికీ అనేక ఆర్టికల్స్‌ను చేర్చి రక్షణను కల్పించారు. తర్వాత తీసుకోవాల్సిన చర్యల కోసం అవకాశమిచ్చారు. చర్యల కోసం, చట్టాల కోసం అవకాశాలిచ్చారు. అందరినీ ఒప్పించిన రాజ్యాంగం అన్నింటికన్నా గొప్పది. ఆచరణలో ఉన్నది. ప్రపంచంలోని మహోన్నత తాత్వికత "వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్" 'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికీ ఒకే విలువ. ఒకే ఓటు) అనేది ఎంత గొప్ప తాత్వికతో నేను అనేక తాత్విక గ్రంథాల్లో, రచనల్లో, ప్రసంగాల్లో వివరించాను. దీన్ని బలంగా జీవితమంతా సమస్త రంగాల్లోకి విస్తరింపజేసిన దార్శనికుడు డా. బి.ఆర్. అంబేద్కర్. వేల యేళ్ళుగా ఎందరో తత్వవేత్తలు ఎన్నో సిద్ధాంతాలు చేశారు. వాటన్నిటి కన్నా అత్యంత వాస్తవికమైన అత్యున్నత తాత్వికత. అది రాజ్యాంగబద్ధమైంది. అన్నిటికీ భూమికగా నిలిచింది. దీని ప్రాధాన్యతను బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలు గుర్తించాలి. ఇతర దేశాల్లో అనేక ఉద్యమాల తర్వాత సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించబడింది. మహిళలకు ఎంతో ఆలస్యంగా ఓటు హక్కు కల్పించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం. సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు. సమస్త అసమానతలు, వివక్షలు, దోపిడీల నిర్మూలన. కుల నిర్మూలన, స్త్రీల సమానత్వం, స్టేట్ సోషలిజం, భూమిని, పరిశ్రమలను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేయడం, ప్రభుత్వ ఉద్యోగ, విద్యారంగాలలో వెనుకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు, విద్య ప్రాముఖ్యత, మానవీయ విలువలు, ప్రపంచ స్థాయిలో భారత దేశం పునర్నిర్మాణం, రాజ్యాంగ నిర్మాణ పరంగా డా. బి.ఆర్. అంబేద్కర్ రుణం భారత జాతి తీర్చుకోలేనిదని ప్రథమ రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ హిందూ సమాజంలోని కుల, మత, ఆర్థిక దోపిడీ శక్తుల పాలిట విప్లవానికి ప్రతీక అని భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య చట్టం, 1947 'లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళిక' భారత దేశ విభజనకు ఆధారం అని చెప్పవచ్చు.ఈ ప్రణాళిక ప్రకారం బ్రిటిషు పార్లమెంట్ భారత స్వాతంత్ర్య చట్టాన్ని 1947 జులై 5, ఆమోదించింది. ఇది 1947 జులై 18న బ్రిటీషు రాజరికం ఆమోదాన్ని పొందింది. ఈ చట్టం 1947 ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చింది. భారత స్వాతంత్ర్య చట్టాన్ని పురస్కరించుకొని, ఇండియా, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర దేశాలు అవతరించాయి. భారత రాజ్యాంగం సుదీర్ఘమైనది. భారత రాజ్యాంగంలో శాసన నిర్మాణ, పరిపాలన, ఆర్థిక సంబంధాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఎలా ఉండాలో వివరించారు.భారత రాజ్యాంగం రూపకల్పన డా. బి.ఆర్. అంబేద్కర్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా 1948, జనవరి నెలలో రాజ్యాంగం తొలి ముసాయిదా ప్రతి (చిత్తు ప్రతి) విడుదల అయింది. ఆ చిత్తు ముసాయిదాకు వివిధ వర్గాల నుండి, ప్రజల నుండి 7,635 సవరణలు వచ్చాయి. వాటిలో 2,473 సవరణలపై ఉప సంఘం చర్చించింది. 26 నవంబర్, 1949న నూతన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. తొలి రాజ్యాంగ ప్రతిపై 24 జనవరి 1950 తేదీన 284 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు సంతకాలు చేశారు. అలా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అదే గణతంత్ర దినం అనే రిపబ్లిక్‌డే.

# తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ ట్రేడర్స్ అధినేత వాయుగంలో ఖాజారావు మృతికి సంతాపం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి పట్టణం లో కిషోర్ ట్రేడర్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు వాయిగాండ్ల ఖాజారావు మరణించటం తో ఆ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకటరామారావు నివాసానికి వెళ్లి నివాళ్లు అర్పించటం జరిగింది.. ఈ కార్యక్రమం లో అయన వెంట నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ,ఉదయగిరి మండల కన్వీనర్ భయ్యన్న, వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు , రియాజ్ ,గూడూరు వెంకటేశ్వరరావు జాఫర్ మొహిద్దీన్ బొజ్జా నరసింహులు , ఓబుల్ రెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు



# ఆత్మకూరును మొదటి పది స్థానాల్లో నిలబెట్టడమే నా బాధ్యత

**ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.**

**వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి**

**రూ.4.71 కోట్ల వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందచేత..**

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ సారధ్య ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని, జగనన్న ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని స్థానాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే బాధ్యత నేను తీసుకుంటానని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శనివారం వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాట విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, అధికారులు ఘన స్వాగతం పలుకగా వైఎస్సార్ ఆసరా సభా ప్రాంగణం వరకు కోలాట నృత్యాలు చేస్తూ ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు , నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు 14 రకాల పథకాలు అందచేశారని, ఈ పథకాలు పొందేందుకు ఏ మహిళ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని అన్నారు.గతంలో జగనన్న మీకు సంక్షేమాన్ని చేస్తానని చెప్పి ఓటు అడిగినప్పుడు రాష్ట్ర ప్రజలందరూ కలసి 151 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించారని, ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చి ఆయన మళ్లీ ఓటు అడుగుతున్నారని, ఈ సారి ప్రజలంతా కలిసి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.సంక్షేమ పథకాలు



అందుకున్న అక్క చెల్లెమ్మలు జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గతంలో 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామిలను అమలు చేయకపోవడంతో పడిన ఇబ్బందులను గుర్తించి 2019లో జగనన్న చెప్పిన మాటను నమ్మి ఆయనను ముఖ్యమంత్రిని చేశారని, ఇచ్చిన ప్రతి హామిని జగనన్న నెరవేర్చి 2024లో మళ్లీ ఓటు అడిగేందుకు వస్తున్నారని అన్నారు.జగనన్న ప్రభుత్వంలో తెచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనవి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలేనని, ఈ వ్యవస్థలతో ప్రజలందరికి ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పాలనతో ప్రతి గ్రామంలో మార్పు జరుగుతుందని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, జగన్నన కోరుకుంటున్నట్లు 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏఎస్ పేట మండలానికి వైఎస్సార్ ఆసరా రూ.4.71 కోట్ల నమూనా చెక్కును లబ్దిదారులకు అందచేశారు.

# పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం రహదారి భద్రత పై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు రామగుండం ట్రాఫిక్ ఏసీపి

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ట్రాఫిక్ ఏసీపి నర్సింహులు హాజరు అయి ఆటో డ్రైవర్స్ కి ట్రాఫిక్ నియమ నిబంధనల గురుంచి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఏసిపి మాట్లాడుతూ, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకు వెళ్లకూడదని, ప్రయాణికుల తో మర్యాదగా ప్రవర్తించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించి కేసులు నమోదు చేసి జైల్ కి పంపిస్తామన్నారు. క్రమం తప్పకుండా ఇన్సూరెన్స్, పొల్యూషన్ క్రమబద్దీకరించుకోవలని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం




చేర్చాలన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే చోటు అధికార ప్రతినిధి మాదాస్ మనీ. నారాయణ, శ్రీనివాస్, వేణు, రవిగౌడ్ .కుమార్, తిరుపతి, మారుపాక శీను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగ బాధితుల విషయంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారు ప్రత్యేక దృష్టి కేటాయించాలి.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,సిపిఐ మాల్ ప్రజాపంధా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్.ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగాల కుంభకోణం రాష్ట్రం మొత్తం దృష్టిని ఆకర్షించింది. ఎంతగానో పోరాడి ఉద్యోగాలు వస్తాయని కలలు కన్న స్థానిక నిరుద్యోగ యువతకు నిరాశే ఎదురయింది. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బయట రాష్ట్రాల వాళ్ళు ఉద్యోగాలు చేస్తుంటే చూస్తూ ఉండండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో 790 మంది ఉద్యోగ బాధితులు డబ్బులు పెట్టి మోసపోయి ఆత్మహత్యలు చేసుకున్న బాధితుల కుటుంబాలు నేటికీ న్యాయం జరగక ఎదురుచూస్తున్న పరిస్థితి ఉన్నది. ఉద్యోగ బాధితులకు న్యాయం చేస్తామన్న అఖిలపక్షం కూడా నేటికీ ఎంత మేరకు బాధితులకు డబ్బులు పంచారో ఎంతమంది బాధితులు ఉన్నారు బహిర్గతం చేయని పరిస్థితి కూడా ఉన్నది. గత ఎన్నికల్లో ఆర్ ఎఫ్ సి ఎల్ [illegible] న్యాయం [illegible] హామీని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ హామీ ఇవ్వడం జరిగింది. మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ బాధితుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దన్న పాత్ర పోషించి వారి కుటుంబాలకు న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ఇటీవల ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేసేందుకుగాను ఆల్ ఇండియా వ్యాప్తంగా నోటిఫికేషన్ ఇచ్చింది. నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను లోకల్ కింద గుర్తించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా నోటిఫికేషన్ సవరించాలని, స్థానికులకే ఆ ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి గౌరవ ఎమ్మెల్యే తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పోరాడి సాధించుకున్న పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగ బాధితులంతా ఇప్పటికైనా బయటకు రావాలని, పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# సమ్మక్క సారక్క జాతరకు అన్ని విధాలుగా ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సమ్మక్క సారక్క జాతర సందర్భంగా రామగుండం నియోజకవర్గం మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ అధికారులతో సింగరేణి మరియు ఎన్టిపిసి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతరకు విచ్చేస్తున్న భక్తులకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలని ఏ లాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ఇబ్బందికి గురికాకుండా చూసే బాధ్యత పోలీస్ సిబ్బంది తీసుకోవాలని జాతరకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో అన్ని విధాలుగా ఏర్పాటు చేసి ప్రజలకు మరియు భక్తులకు సంతోషంగా తిరిగి ఇంటికి వెళ్లే విధంగా చూడాలని అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు మేయర్ మున్సిపల్ అధికారులు, సింగరేణి మరియు ఎన్టిపిసి అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలకు హుకుం జారీ చేసిన షాడో సర్వత్రా విమర్శలు శేషా రెడ్డి చర్యలతో పడిపోతున్న వై సి పి గ్రాఫ్



ఉదయగిరి జనవరి 27 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నియోజకవర్గంలోని వివిధ మండలాలలో జరిగే వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని పొదుపు మహిళలందరూ విధిగా హాజరు కావాల్సిందే అంటూ ఉదయగిరి నియోజకవర్గం షాడో సమన్వయకర్త వైయస్సార్ క్రాంతి పథకం ఉద్యోగి శేషారెడ్డి హుకుం జారీ చేశారు. శేషారెడ్డి చర్యల పట్ల నియోజకవర్గంలో వైసిపి గ్రాఫ్ పడిపోతుందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీలోని ఆరు మండలాల మండల కన్వీనర్లు కూడా ఒకరు ఇద్దరు మినహా శేషారెడ్డి చర్ల పట్ల ముభావంగానే ఉన్నారు. అది అంతర్గత రాజకీయ కోణంగా భావించినప్పటికీ ఒక మండలంలోని పొదుపు మహిళలను మరో మండలానికి బలవంతంగా తరలించే ప్రయత్నమే బెడిసి కొడుతోంది. ఏ మండలంలో కార్యక్రమానికి ఆ మండలంలోని పొదుపు మహిళలు రావాల్సిందే! దానికి ఎవ్వరూ కాదనలేరని వారే లబ్ధిదారులు అయినప్పుడు కార్యక్రమానికి హాజరు కావడంతో బాధ్యత అని అయితే ఒక మండలం నుంచి మరో మండలానికి కార్యక్రమానికి వెళ్లాలంటే ఎంత కష్టమో ఆలోచించాలని మహిళలు అంటున్నారు.. ఇలాంటి సంస్కృతి ఉదయగిరి నియోజకవర్గంలో ఇంతవరకు లేదని సమన్వయకర్త పక్కన చేరి తాను ఉద్యోగి అన్న విషయం కూడా మర్చిపోయి సమన్వయకర్త కంటే ఎక్కువగా తాను ప్రవర్తించటం ఆందోళనకర విషయమని పొదుపు మహిళలు అంటున్నారు. నిన్న మొన్నటి వరకు అందరితో కలిసి ఉద్యోగం చేసుకుంటున్న సదరు వ్యక్తి చాటి ఉద్యోగులపై ఆజమానుష చలయించటం ఎంతవరకు సమంజసం అని చాటి ఉద్యోగులే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గం లో వైసీపీ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓటర్లను మరింత దగ్గరకు తీసుకునే ప్రయత్నాలు చేయాలి కానీ వారిని ఇబ్బంది పెట్టి దూరం చేసుకునే పరిస్థితులు కల్పించకూడదని పలువురు సూచిస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గం పేద నియోజకవర్గ పొదుపులో ఉన్న మహిళలందరూ దిగువ స్థాయి కుటుంబాలకు చెందిన మహిళలే! వారి సొంత మండలంలో అయితేకార్యక్రమానికి హాజరు కాగలరు. ఇతర మండలాలకు అయితే ఉదయం 7 గంటలకే వారు సిద్ధపడాలి కార్యక్రమం ముగించుకుని తిరిగి ఇంటికి చేరేవరకు ఏ సమయం పడుతుందో ఎవరికీ తెలియదు ఇంట్లో పనులు కానీ, తమ బతుకు తెరువు చేస్తున్న పనులు కానీ, ఇంట్లో పాడి ఉంటే పశువుల మేత కానీ ఇవన్నీ తమకు ఇబ్బందులేనంటూ నియోజకవర్గంలోని పొదుపు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో లాగా ఏ మండలంలో వైయస్సార్ ఆసరా పథకం జరుగుతుందో అదే మండలంలోని పొదుపు మహిళలను ఆ కార్యక్రమానికి పిలిపిస్తే సరిపోతుంది కానీ ఒక చివర ఉన్న సీతారాంపురం మండలం నుంచి మరో చివరన ఉన్న కొండాపురం జలదంకి మండలాలకు మహిళలను తరలించాలంటే అది కూడా బలవంతంగా హుకుం జారీ చేసినట్లయితే జరగబోయే పర్యవసానం ఎలా ఉంటుందో కూడా ఊహించాల్సి ఉంది. ప్రస్తుతం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఎదుర్కొంటున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిజమైన సమన్వయకర్త షాడో సమన్వయకర్తను అదుపులో ఉంచుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని నియోజకవర్గంలోని రాజకీయ మేధావులు సూచిస్తున్నారు.చీరలు స్వీట్లు పంపిణీ ఉదయగిరి ఏరియాలో ఆరు మండల లో పనిచేస్తున్న వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బందిని నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ప్రజలను ఏ విధంగా తీసుకురావాలనే అవగాహన కార్యక్రమం పై మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉండే మేకపాటి గృహానికి స్వయంగా పిడి గారే ఇక్కడికి ఆహ్వానించారని వివోఏలను, సీసీలను, ఏపీఎంలను పిలవడం గమనార్హం. మేకపాటి గృహానికి చేరుకున్న వివోఏలకు, సీసీలకు, ఏపీఎంలకు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వారికి చీరలు, 1/2 కేజీ స్వీట్ బాక్స్ ను అందించడం కొసమెరుపు.

# దాతల సేవలు అభినందనీయం

**టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ రామచంద్రయ్య**

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : దాతల సేవలు అభినందనీయమని ప్రెసిడెంట్ రామచంద్రయ్య అన్నారు. శనివారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో నీ టీచర్స్ కాలనీకీ కే కృష్ణారెడ్డి తన వంతు సహాయంగా దాతగా ముందుకు వచ్చి.. నీటి బోరును వేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అలాంటి వారి సేవ కార్యక్రమాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రమౌళి, అశోక్ కుమార్, సంధ్యారావు జనరల్




సెక్రెటరీ, దాసు ట్రెజరర్, అనంతరెడ్డి, రాజ్ సింగ్ శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ విట్టల్ ఉపాధ్యక్షురాలు వెంకటేష్ , బి సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీల కమిటీల నిర్మాణం చేసుకోవాలి

## బీఆర్ఎస్ సైనికులకు ఏ కష్టం వచ్చినా తాము కంటికి రెప్పలా కాపాడుకుంటాను

మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎంగా బాధ్యత తీసుకున్న కెసిఆర్ గారు తమ పాలనలో ప్రతి పల్లేను అభివృద్ధి కి చిరునామా మార్చి దేశానికే ఆదర్శ గ్రామపంచాయతి తెలంగాణ పల్లెలను మార్చరని రామగుండం మాజి శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని ఎమ్ ఆర్ కె బ్యాంకెట్ హాల్లో అంతర్గాం పాలకుర్తి మండల బీ ఆర్ఎస్ పార్టీ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే అభినందన సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .కెసిఆర్ గారి పాలనలో పల్లె ప్రగతి కార్యక్రమం తీసుకుని వైకుంఠధామం డంప్ యార్డ్ పల్లె ప్రకృతి వనాలు చెత్త సెకరణకు ట్రాక్టర్లు ఎర్పాటు చేసిపల్లెను సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు గ్రామాలన్నీ అభివృద్ధి ప్రయాణం అభివృద్ధి పయనించాలని తొలి సిఎం కెసిఆర్ గారు ఎంతో కృషి చేశారని చెప్పారు.గ్రామాభివృద్ధిలో సర్పంచులు ఎంతగానో సేవ చేశారని శ్రమించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన మహాఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలో మనమందరం ప్రజాప్రతినిధులుగా పనిచేయడం అదృష్టమని అన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులను వెచ్చించి అభివృద్ధి చేసిన అభివృద్ధిని మనం చెప్పుకోక మూలంగానే పార్టీ కి మనకు నష్టం జరిగిందని అన్నారు. సర్పంచులు రాబోవు కాలంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. ఈనెల 31వ తేదీన సర్పంచులను పదవులు ముగుస్తుందని తిరగి ఎన్నికలు నిర్వహించేవరకు సర్పంచులను స్పెషల్ పర్సన్ ఇన్చార్జిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార పార్టీ మన ప్రజాప్రతినిధులు గానీ మన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గాని



ఇబ్బందులు పెడితే వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ తాము ఉంటామని చెప్పారు.రాబోవు కాలంలో సర్పంచులు ప్రజాప్రతినిధులు అందరూ కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఆముల నారాయణనాయకులు కౌశిక హరి వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి సర్పంచ్ లు ధరని రాజేష్ బాదరవేన స్వామి బండారి ప్రవీన్ తుంగపిండి సతీష్ మేరుగు పోశం గుమ్ముల రవీందర్ పసూల నాగలక్ష్మి భాస్కర్ కుర్ర వెంకటమ్మ నూకరాజు కొల్లూరి సత్య సతీష్ సందెల దివ్య మల్లయ్య కొలలత రావుల శారదా సాగర్ కొప్పు పుష్పలత రాజేశం కొండ్ర చంద్రం గంగాధరి దేవమ్మ రాములు ఎంపిటీసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి టి స్వామి నడిపెల్లి మురళీధర్ రావు తోడేటి శంకర్ గౌడ్ తిరుపతి నాయక్ ఇంజపురి నవీన్ పర్లపల్లి రవి నూతి తిరుపతి నారాయణ దాసు మారుతీ జక్కుల తిరుపతి ఎదులాపురం వెంకటేష్ అచ్చే వేణు మేరుకు దేవరాజ్ అల్లం రాజన్న తోట వేణు కోల సంతోష్ గౌడ్ బోడ్డు రవీందర్ జేవి రాజు తోకల రమేష్ ముప్పిడి సత్యప్రసాద్ దొమ్మేటి వాసు మెహిద్ సన్నీ జక్కుల తిరుపతి సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి 1 ఏరియాలో ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా పై సమీక్షా సమావేశం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: శనివారం ఆర్జీ-1 జియం కార్యాలయంలో ఆర్జీ-1 లోని అన్ని విభాగాల అధికారులతో జియం శ్రీ చింతల శ్రీనివాస్ ఉత్పత్తి మరియు ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, గనులలో అవసరమైన మేటిరియల్, రక్షణ, సివిల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా జియం మాట్లడుతూ ఫిబ్రవరి మాసంలో సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు మరియు వచ్చే నెల నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి అధికారులతో దిశా నిర్ధేశము చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల, ఓవర్ బర్డెన్ తరలింపు గురించి చర్చించారు. గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి దిశా నిర్దేశం చేశారు. నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల గురించి విది విధానాలను అధికారులకు వివరించారు. బొగ్గు రవాణా సమయంలో తీసుకోవలసిన క్వాలిటీ మరియు రక్షణ చర్యలను వివరించారు. జీడికే ఓసీ 5 నుండి బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపుకు సంబందించిన పనుల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో



ఏరియా ఇంజనీరురాం మూర్తి, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజంట్ బి. సైదులు, జీడికే ఓసీ 5 పిఓ కె. చంద్ర శేఖర్, డిజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, డిజీఎం ఏరియ వర్క్ షాప్ మదన మోహన్, డిజీఎం టిటిసి వెంకటరమణ, పర్చేస్ అధికారి శ్రీనివాస్, మేనేజర్స్ నెహ్రూ, రమేశ్ కుమార్, తిరుపతి, ఎస్.ఈ దాసరి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రానికి మేలు జరగాలంటే కాంగ్రెస్ రావాలి

**పి.సి.సి.చీఫ్ షర్మిల**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రాష్ట్రానికి మేలు జరగాలంటే కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావాలని పి.సీ.సి.చీఫ్ వై ఎస్ షర్మిల కాంగ్రెస్ కార్య కర్తలకు పిలుపు నిచ్చారు. పి.సి.సి.చీఫ్ గా బాధ్యతలు చేపట్టి తొలి సారిగా శనివారం నాడు ఆమె నెల్లూరు కు విచ్చేసారు. ఈ సందర్బంగా పట్టణంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్సహపరిచారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో పట్టుమని ఏ ఒక్క పరిశ్రమ తీసుకొని రాలేదని ఆమె అధికార వైసీపీ పార్టీ ని దుయ్యబట్టారు తల రాతలు మార్చే విదంగా జగన్ ఏ నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. యువతను ఉచితంగా చదువుకోమని రాజశేఖర్ రెడ్డి చెపితే విద్య వ్యవస్థను సర్వ నాశనం చేసిన ఘనత జగనమోహన్ కె దక్కిందన్నారు బిజెపి పార్టీ ని పరోక్షంగా విమర్శిస్తు బి అంటే బాబు జి అంటే జగన్ పి.అంటే పవన్ అని బీజేపీ టిడిపి వైసీపీ ఒకటే నన్నారు కాంగ్రెస్ ఒక్కటే ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు ప్యాత్యేక హెూదా రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొని రవాలని ఆమె




పిలుపునిచ్చారు తాను రాష్ట్రంలో పర్యటిస్తుంటే అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారంటే వైసీపీ కి వణుకు పడుతుందన్నారు తొలిసారిగా జిల్లా అడుగు పెట్టిన వై.ఎస్ షర్మిలకు జిల్లా పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరి దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని నలు ములలనుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలను చూసి అత్యుస్యహంగా షర్మిల ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎక్కు వ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి :ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలోని ఉపాలయంలో వేంచేసియున్న సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి శనివారం సందర్భంగా ప్రత్యేక అలంకరణ గావించిన ఆలే అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు. అనంతరం స్వామివారికి తమలపాకు పూజ, వడమాల సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులు.



# మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి ఎంపీ ఆదాల

నెల్లూరు స్వర్ణాల చెరువులో ఐదు లక్షల చేపపిల్లలు విడుదల

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :చేపల వేట ప్రధాన వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల సమస్యలను సత్వరమే పరిశీలించేందుకు కృషి చేస్తామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. గిరిజన మత్స్యకారుల జీవనోపాధిలో ఎటువంటి సమస్యలు ఉన్న సమంత శాఖ అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని తద్వారా ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించి వారి జీవనోపాధికి సహకారం అందించడం జరుగుతుంది ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు శనివారం 35వ డివిజన్ పరిధిలోని స్వర్ణల చెరువులో మత్స్యకారుల జీవనోపాధి కోసం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, 35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 35వ డివిజన్ అధ్యక్షులు యాకసిరి శరత్ చంద్ర, జిల్లా మధ్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరావు, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి తదితరులతో కలిసి నెల్లూరు స్వర్ణాల చెరువులో 5 లక్షల బొచ్చే, రాగండి, ఎర్రమైల తదితర రకాల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, స్థానిక విజన్ నాయకులు బాబ్జి యాదవ్, వేలూరు గోపి, వీరాచారి, ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వర్లు, శివ కమలాకర్, మధు, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి షేక్ రియా, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, తాళ్లూరు అవినాష్, సయ్యద్ మొబినా, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, ఏసు నాయుడు, తురక సూరిబాబు, టీవీఎస్ కమల్, అలగరా ప్రభాకర్, ఒట్టూరు సుధాకర్ యాదవ్, వేలూరు శ్రీధర్ రెడ్డి, పచ్చ రవి, యాకసిరి రంజిత్, స్పందన ప్రసాద్, ఎంపీ గోపాల్, నాగ శ్రీనివాసులురెడ్డి, కంతర్ అలీ, ఇక్బాల్



భాయ్, వై శ్రీనివాసులు రెడ్డి, వైవిఆర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, ఓ మురళి రెడ్డి, మైపాడు అల్లా బక్షు, దాసరి రాజేష్ బాబు, అశోక్ దాస్, ఇస్మాయిల్ ఖాదరి, బెల్లంకొండ వెంకయ్య, మోసే, జాకీర్, ఖాదర్ మస్తాన్, సతీష్, పఠాన్ అస్లాం, మత్స్య శాఖ అధికారులు వివిఆర్ బాబు, ఎఫ్డిఓ సంజయ్ స్టీఫెన్, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ మండల విద్యాధికారిగా అవార్డు పొందిన సదాశివపేట మండలం విద్యాధికారి అంజయ్యను మండల వనరుల కేంద్రం సిబ్బంది ఈరోజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత అంజయ్య మాట్లాడుతూ. మరింత బాధ్యతలు పెరియాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోఆర్డినేటర్ కనిష్క్ రాజ్, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్ లక్ష్మణ్, సిఆర్పి రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు అవార్డు రావడం అంటే చిన్న విషయం కాదని అంజయ్య గత 30 సంవత్సరాల నుంచి కష్టపడుతున్నానని అవార్డు దక్కినందుకు సంతోషకరమని సిబ్బందికి తెలిపారు.



# పార్టీని మరింత బలోపేతం చేయండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ కు చెందిన చును పాషా సొంతగూటికి మళ్ళీ చేరారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను మియాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అభివృద్ధి చెందే విధంగా చూడాలని కాలనీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారికి బండి రమేష్ హామీ ఇచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని తెలిపారు. మూసాపేట్ కి చెందిన చూను పాషా, వహీద్, లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బండి రమేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రఘు, తూము వేణు, సతీష్ గౌడ్ డివిజన్



ప్రెసిడెంట్, తూము సంతోష్, స్వరూప,ఎల్లేష్, లక్ష్మయ్య,నయీమ్, సచిన్, షకీల్, వెంకటేష్ యాదవ్, ఇర్ఫాన్, అమీర్, కాజా పాషా,మోయిన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు బిగ్ షాక్ లు తగులుతున్నాయి. తూప్రాన్ మండల%శీ% మేజర్ గ్రామ పంచాయతీ అయినటువంటి ఘనపూర్ గ్రామ సర్పంచ్ మిద్దింటి పుష్ప నవీన్, ఉప సర్పంచ్ ఆకుల రవి, లు గురువారం రోజున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు వారికీ నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు . ఘనపూర్ సర్పంచ్ పుష్ప, ఉప సర్పంచ్ ఆకుల రవి,ల చేరిక తో బిఆర్ఎసు పార్టీలో కలకలం కలకలం రేపుతుంది .పార్టీలో చురుకుగా ఉంటూ గ్రామంలో లో బిఆర్ఎస్ కు వెన్ను దన్నుగా ఉన్న సర్పంచ్ పుష్ప నవీన్, ఉప సర్పంచ్ ఆకుల రవి లు గత 16 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ కోసం కష్ట పడి పని చేసిన పార్టీలో కనీస%శీ% పార్టీ వ్యక్తి అని కూడా లేకుండా మర్యాద లేకుండా పోయిందని అందు గురించి ఈరోజు పార్టీ మారవలసి వచ్చింది పార్టీ మారడం తో తూప్రాన్ మండలం లో బిఆర్ఎస్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది.



విరి బాటలో బాటలో భారీ సంఖ్యలో పార్టీ మార్పులు ఉండనున్నట్లు సమాచారంవిరు పార్టీ మారడం తో తూప్రాన్ మండలంలో రాజకీయాలు రసవత్తరంగా మారానున్నాయి. ఈ కార్యక్రమంలోతూప్రాన్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: శనివారం ప్రధాన చౌరస్తా నుండి తాజుద్దీన్ బాబా జన్మదిన పురస్కరించుకొని దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు చౌరస్తా నుండి చందల్ మరియు బాబా పల్లకి సేవను చౌరస్తా రీగల్ సుమారు లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ తిరుమల నగర్ వీధిగా కాకతీయ నగర్ తాజుద్దీన్ బాబా మందిరం ర్యాలీ మహిళల కోలాటాలు డ్యాన్సులతో బాబా చందల్ ఊరేగింపు దర్బార్ వరకు తీసుకువెళ్లి సాయంత్రం బాబా దర్బార్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బాబా జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు రేపు అనగా 28వ తేదీ దర్బార్ లొ పుణ్యవచన కార్యక్రమం మరియు



కూల్ అనంతరం రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు

**- ఎమ్మెల్యే కృష్ణారావు**

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం : బాలనగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాజీవ్ గాంధీ నగర్ లో క్రికెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని కులాలకు మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఏర్పాటు చేయడం వలన మానసిక ఉల్లాసంతో పాటుగా ఆరోగ్యాలు కూడా మెరుగుపరుచుకోవచ్చని



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ , యూత్ అసోసియేషన్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పెన్సిల్ ఆర్ట్సు తో జిల్లా కలెక్టర్ చిత్రం గీసిన ఆర్టిస్ట్

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పరిధిలోని కడపల గ్రామానికి చెందిన మూగ ఆర్టిస్ట్ గూడూరి ఆగమప అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో. మూగ కళాకారులు గూడూరు ఆగమప అతని సోదరుడు నాగరాజు, కలెక్టర్ వల్లూరి క్రాంతికి, ఆమె ఫోటో ఫ్రేమ్ ను బౌకరించారు. పెన్సిల్ ఆర్తో తన ఛాయ చిత్రం గీసిన ఆర్టిస్ట్ ఆగమప ప్రతిభను కలెక్టర్ ప్రశంసిస్తూ అభినందించారు. దివ్యాంగులైన మూగవారైనా పట్టుదలతో చేస్తారని ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడు ఏ పనైనా చేయగలరని ఆగమప నిరూపించాలని జిల్లా కలెక్టర్ గారు పేర్కొన్నారు.



# దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొన్న కలెక్టర్ వల్లూరి క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం :అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకి మనసుకు లక్ష్యానికి కాదని వల్లూరు క్రాంతి కలెక్టర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనుకున్నది సాధించడానికి అంగవైకల్యం దివ్యాంగుల అడ్డు రాదని, ఎంతోమంది అది సాధించి చూపించారని ఆమె తెలిపారు దివ్యాంగులు గట్టి సంకల్పంతో పనిచేస్తూ చూపిస్తారని ఆమె పేర్కొన్నారు.




# 2024 కాల నిర్ణయ పట్టిక ఆవిష్కరణ

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టి యు టి ఎఫ్) వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ను శంకర్పల్లి మండల మానవ వనరుల కేంద్రం లో టి పి సి సి జనరల్ సెక్రెటరీ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి, ఎంఈఓ సయ్యద్ అక్బర్ కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ శంకర్ పల్లి మండల శాఖ అధ్యక్షులు ఏ. సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ పా-ఠశాలల్లో స్కావెంజర్ ని నియమించాలని, ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న డి ఎ లను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే శంకర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస చారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డిఎ లను వెంటనే ప్రకటించాలని స్పౌస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలని, పండిత, పీ.ఈ.టి లకు ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఉ



పాధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు రఫీక, గౌరవ సలహాదారులు వి. శ్రీనివాస్ రాజు సభ్యులు మోహన్ రెడ్డి , జగదీష్, వరప్రసాద్, రాము శర్మ ,మొగులయ్య, రాజు, కవిత, కాంచన లక్ష్మీ, ధనలక్ష్మి, ఉమామహేశ్వర్, మదుర స్వప్న, జ్యోతిర్మయి, గిరిజా రెడ్డి, యం.విజయలక్ష్మి, పల్లవి, సరిత, వీణా, ప్రీతి ,జమున, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణములతో పనులు పూర్తి చేయాలి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి మునిసిపల్ హైదర్ నగర్ డివిజన్ లోని జానకి రామ టవర్స్ ప్రాంగణంలో చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, దేవి డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు హరి సురేష్, ఆదినారాయణ, కిరణ్, నవీన్, సురేష్, శరత్, ప్రభాకర్,



మణికంఠ, విజయ్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టే ఆలోచనలో మున్సిపల్ కౌన్సిలర్ లు




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లో వేడెక్కిన రాజకీయం తూప్రాన్ మున్సిపల్ ను అధికారికంగా ప్రకటించిన తర్వాత అధికార పార్టీ బిఆర్ఎస్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఇందులో బిఆర్ఎస్ అధికార పార్టీ కౌన్సిలర్లు అధిక శాతం సీట్లు గెలవడంతో మున్సిపల్ చైర్మన్ గా ఒకటవ వార్డులో గెలిచిన బొంది రవీందర్ గౌడ్ ను మెజార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. నాటి నుండి నేటి వరకు అధికార పార్టీ కౌన్సిలర్లకు సరైన మర్యాద ఇవ్వకుండా కార్యక్రమాలను నిర్వహించడం మున్సిపల్ లోని సమావేశాలకు బి ఆర్ ఎస్ కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడం ప్రభుత్వం నిధుల ద్వారా ఏర్పాటు చేసే పనుల విషయంలో ఆయనకు అనుకూలమైన వ్యక్తులకు పనులు ఇవ్వడం లాంటివి మిగతా కౌన్సిలర్లకు అసమానతలు చూపించడం వంటివి. అధికార పార్టీ కౌన్సిలర్లు అసహనానికి గురై పలుమార్లు మంత్రితో మొర పెట్టుకోవడం జరిగింది. మంత్రి నుండి దీనికి ఎలాంటి స్పందన రాకపోవడంతో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ ఆగడాలు మితిమీరి పోయాయని అంత-ర్గతంగా ఎన్నోసార్లు కౌన్సిలర్లు సమావేశాలను ఏర్పాటు చేసుకొని చర్చించుకోవడం జరిగింది. కానీ ఇందులో సరైన పసలేక ఆ సమావేశాలలో బలం సమకూర్చుకోక పోవడంతో విఫలం అయ్యారు. ఈమధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైంది. ఇదే అదునుగా గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల అండదండలతో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ అవినీతి కార్యకలాపాలకు మితిమీరిన ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి అవిశ్వాసం తీర్మానం పేరిట మున్సిపల్ కౌన్సిలర్లు రంగం సిద్ధం చేశారు. గతంలో మున్సిపల్ కౌన్సిలర్లకు సరైన పద్ధతిలో విలువలు ఇవ్వకపోవడంతో కార్యకలాపాలకు సమాచారం ఇవ్వకపోవడంతో గత నాలుగు రోజుల నుండి అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకొని మెజార్టీ కౌన్సిలర్ల ద్వారా అతి త్వ-రలో అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోవడానికి రంగం సిద్ధం చేశారని వచ్చిన వార్త కథనాలను ఎంత మట్టుకు నిజం చేస్తారు మున్సిపల్ కౌన్సిలర్లు ఈ పరీక్షలో నెగ్గేన అని మున్సిపల్ విశ్వాసనీయవర్గాలు మరియు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూ-స్తున్నారు.

# కాంట్రాక్టుల చేతివాటం అసంపూర్తిగా వంతెన నిర్మాణం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం : సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఇంద్రకరణ్ కు వెళ్లే దారిలో రూ. 2.6 0 కోట్లతో వంతెన నిర్మాణం పనులు 9 నెలల క్రితం ప్రారంభించారు ఇందుకోసం వరి పంట పొలాల మీదుగా తాత్కాలిక దారిని ఏర్పాటు చేశారు. తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు దారిపై వెళ్లేవారు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన పనులు పూర్తి చేయాలని పోయి వచ్చే వాహనాలకు తొందరగా కాంట్రాక్టర్లు చేపించాలని ఇంద్రకరణ్ ప్రజలు కోరుచున్నారు.



# పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుంది

**- సత్యం శ్రీరంగం.**

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల 2024 గాంధీ భవన్ లో కార్యవర్గ, సన్నాహక సమావేశం నిరావహించారు . సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సుజాత పాల్ ని శాలువాతో సత్కరించిన పీసీసీ వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అద్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కాల్వ సుజాత, భవానీ రెడ్డి, సంధ్యా రెడ్డి. ఈ సందర్భంగా సుజాత పాల్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం , పార్టీ శ్రేణులకు చేయవలసిన దిశా నిర్దేశాల గురించి టిపిసిసి అధికార ప్రతినిధులకు వివరించి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ



నేడు మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని, దగాపడ్డ తెలంగాణ ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

# వీగిపోయిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం

సూర్యాపేట టౌన్,జనవరి 27( వాస్తవ తెలంగాణ న్యూస్) :సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ పై 32 మంది వార్డ్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది.మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై నిఖిల దిలిప్ రెడ్డి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.అవిశ్వాస తీర్మానం నోటీస్ పై సంతకం పెట్టిన 32 మంది కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది.కాగా కొండపల్లి నిఖిల దిలిప్ రెడ్డి శిబిరంలో ఉన్న 32 మందిలో 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కనిపించక పోవడంతో కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి శిబిరంలో ఉన్న 31 మంది అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు.దీంతో అవిశ్వాసం వీగిపోయిందని కలెక్టర్ ప్రకటించారు.



# అయోధ్య బాలరామునిగా భక్తులకు స్వామివారు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :అయోధ్య బాలరాముని అలంకరణలో ఆనంద్ బాగ్ శ్రీనివాసుడి దర్శనం. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అయోధ్య శ్రీరాముని ప్రతిష్ట ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విధంగా ఇటీవల అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు. ఇట్టి విశేష సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ నేటి శనివారం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలోని వేంకటేశుడు అయోధ్య బాలరామునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బాలరాముని దర్శనానికి భక్తులు దేవాలయానికి బారులు తీరారు. శ్రీవారి దర్శనానికి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏబీ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో



# లింగయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సతీమణి పుష్ప

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని నీర్నేముల గ్రామానికి చెందిన ఆవుల లింగయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి 10వేల ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట గంగుల వెంకట్ రెడ్డి, కందిమల్ల గోపాల్ రెడ్డి, చలమల్ల నవీన్ కుమార్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, నోముల విష్ణు, ముత్యాల శివ, కదారి నాగరాజు, ఆవుల



యుగేందర్, సన్నీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవ చేయుటం నా అదృష్టం

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//గ్రామంలో సర్పంచ్ గా సేవలు అందించడం తన అదృష్టమని పెద్ద చింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చివరి పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసి పాలకవర్గంకి గ్రామంలోని వివిధ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న వారందరికీ శల్వాతో సత్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎంపిడిఓ మార్టిన్ లూథర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో పాలకవర్గం సహకారంతో గతంలో లేని అనేక అభివృద్ధి పనులు నిర్వహించామని గుర్తుచేశారు. ప్రత్యేకంగా గ్రామ పల్లె ప్రకృతి వనం, రోడ్లు, మురికి కాలువలు, కరెంట్ స్తంబాలు, మంచి నీటి సౌకర్యాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అవకాశం ఇవ్వడం మర్చిపోలేని అనుభూతి పంచుకున్ననన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కదారి



నాగరాజు, వార్డు సభ్యులు వాణి వెంకటేష్, మల్లాగౌడ్, ప్రసాద్, దుర్గేష్, నీలా శంకర్, అంజమ్మ పెద్దలు, కో ఆప్షన్ సభ్యులు శోభ విష్ణు, ఆశ వర్కర్ సంధ్య, విఓఏ కవిత, కార్యదర్శి సుల్తానా బేగం, మిని అంగన్వాడీ నీలా, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హై స్కూల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**-పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి.**
**-పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలి.**
**-విద్యార్థులకు డిజిటల్ క్లాసులు సక్రమంగా బోధించాలి.**
**-జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ // పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు అలాగే 10వ తరగతి విద్యార్థులకు ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించి వారి ఫలితాలను క్షుణంగా పరిశీలించి విద్యార్థుల యొక్క స్థాయిని గుర్తించే పూర్తి బాధ్యత పాఠశాల ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు డిజిటల్ క్లాసులు బోధించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులను



ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారి పనితీరును రిశీలించాలన్నారు.పాఠశాలలో రివిజన్ పాఠ్యాంశాలను బోధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డీఈఓ రాధా కిషన్, ఎంఈఓ బుచ్చా నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలాట గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించిన సాయి కుమార్ గౌడ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన: సిఐ శ్రీధర్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం పాలాట గ్రామం లో శుక్రవారం రోజున 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం గ్రామంలో యువ నాయకుడు నీలం సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు .. ఈ పోటీలను తూప్రాన్ సిఐ శ్రీధర్ ,మనోహరబాద్ ఎస్ఐ కరుణాకర్రెడ్డి ల చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించి గెలుపొందిన విజేతలకు తూప్రాన్ సీఐ శ్రీధర్ చేతుల మీదుగా



విజేతలకు బహుమతులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ , ఉప సర్పంచ్,పాలక వర్గం సభ్యులు ,గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు లాప్ టాప్ లు పంపిణీ

**వ్యవసాయ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదగా తుమ్మల గారి క్యాంప్ ఆఫీసులో శనివారం అంద విద్యార్థులకు లాప్టాప్ ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంధవిద్యార్థులకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు గతంలో కూడా చేతన ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు ప్రజలకు ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సేవ సంస్థలు కూడా సేవ కార్యక్రమంలో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు ప్రస్తుతం హైదరాబాదులోని వివిధ డిగ్రీ కళాశాలలో అభ్యసిస్తున్న ఐదుగురు అంధ విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ చేశారు భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఈ సేవ కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్



సభ్యులు పసుమర్తి రంగారావు ముత్తినేని సురేష్ మాదిని నరసింహారావు చంద్రకాంత్ నవీన్ షేక్ రషీద్ కొంగర పురుషోత్తం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాల భవన్ ఆధ్వర్యంలో నో బ్యాగ్ డే సంబరాలు

సూర్యాపేట టౌన్,జనవరి 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) : బాల్ భవన్ ఆధ్వర్యంలో ప్రతి నాల్గవ శనివారం రోజున పాఠశాలల్లో నిర్వహించే “నో బ్యాగ్ డే “ సందర్భంగా సూర్యాపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు డాన్స్, డ్రాయింగ్, సంగీతము, వాయిద్యము మరియు కుట్టు అల్లికల విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ పిల్లలు అన్నిట్లో ముందు వుండాలని,నో బ్యాగ్ డే సందర్భంగా లలిత కళలు పోటీలు నిర్వహించడం వల్ల పిల్లల్లో దాగిన నైపుణ్యాలను వెలికి తీయడం అని అన్నారు.తదుపరి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ గారు,విశ్రాంత అధ్యాపకుడు హమీద్ ఖాన్ గారు,చివ్వెంల జడ్పిహెచేస్ ప్రధానోపాధ్యాయురాలు కళారాని గారు,జిల్లా బ్యూటీ పార్లర్ యూనియన్ కార్యదర్శి రోజా,అఖిల గార్లు విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడమైనది. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక కళను నేర్చుకోవడం వల్ల ఒత్తిడి లేని భవిష్యత్తు సొంతం అవుతుందని,మానసిక వికాసం, ఉపాధి కి కూడా ప్రయోజనం అని



అన్నారు.ఇట్టి కార్యక్రమానికి దాతగా జిల్లా బ్యూటీ పార్లర్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతి గారు సహాయ సహకారాలు అందించినందుకు వారి సభ్యులను ఘనంగా సన్మానించారు, జెడ్పిహెచేస్ ప్రధాన ఉపాధ్యాయురాలు గోలి పద్మ గారికి, పాఠశాల సిబ్బందికి,పేరెంట్స్ కి బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు,బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య,సత్యనారాయణ సింగ్ కె, ఉమా, అనిల్,సాయి కార్యక్రమ నిర్వహణ లో పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గాన్ని మొదటి పది స్థానాల్లో నిలబెట్టడమే నా బాధ్యత: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**ఏఎస్పేట వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి**

**రూ.4.71 కోట్ల వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందచేత**



ఏఎస్పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ సారధ్య ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని, జగనన్న ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని స్థానాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపే బాధ్యత తాను తీసుకుంటానని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు శనివారంమండల కేంద్రమైన ఏఎస్ పేటలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, అధికారులు ఘన స్వాగతం పలుకగా వైఎస్సార్ ఆసరా సభా ప్రాంగణం వరకు కోలాట నృత్యాలు చేస్తూ ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా తొలుత ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారుఅనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు , నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు 14 రకాల పథకాలు అందచేశారని, ఈ పథకాలు పొందేందుకు ఏ మహిళ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తెలిపారు గతంలో జగనన్న మీకు సంక్షేమాన్ని చేస్తానని చెప్పి ఓటు అడిగినప్పుడు రాష్ట్ర ప్రజలందరూ కలసి 151 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించారని, ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చి ఆయన మళ్లీ ఓటు అడుగుతున్నారని, ఈ సారి ప్రజలంతా కలిసి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనికోరారు సంక్షేమ పథకాలు అందుకున్న అక్క చెల్లెమ్మలు జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గతంలో 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామిలను అమలు చేయకపోవడంతో పడిన ఇబ్బందులను గుర్తించి 2019లో జగనన్న చెప్పిన మాటను నమ్మి ఆయనను ముఖ్యమంత్రిని చేశారని, ఇచ్చిన ప్రతి హామిని జగనన్న నెరవేర్చి 2024లో మళ్లీ ఓటు అడిగేందుకు వస్తున్నా మని తెలిపారు జగనన్న ప్రభుత్వంలో తెచ్చిన సంస్కరణల్లో ముఖ్యమైనవి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలేనని, ఈ వ్యవస్థలతో ప్రజలందరికి ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు ప్రజలు అందుకున్నారని తెలిపారు ముఖ్యమంత్రి పాలనతో ప్రతి గ్రామంలో మార్పు జరుగుతుందని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, జగనన్నకోరుకుంటున్నట్లు 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏఎస్ పేట మండలానికి వైఎస్సార్ ఆసరా సంబంధించిన 507 సంఘాలకు చెందిన రూ.4.71 కోట్ల నమూనా చెక్కును లబ్దిదారులకు అందచేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బి పద్మజా రెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ పులిని వెంకట రమేష్ రెడ్డి మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానీ భాష మండల వైఎస్సార్ సీపీ నాయకులు అంబవరపు కోటిరెడ్డి ఏఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాష సూర శ్రీనివాసుల రెడ్డి గూడా భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డిషేక్ షేరాజ్ అలీ షేక్ రియాజ్ అహ్మద్ ముజీర్ అల్లంపాటి కొండారెడ్డి ఏలూరి మాలాద్రి నాయుడు గోసల శ్రీనివాసుల రెడ్డి నరసయ్యఎంపీడీవో భాస్కర్ ఏసి వెంకటేశ్వర్లు ఏపిఎం సతీష్ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లపై వీగిన అవిశ్వాసం నైతిక గెలుపు మాదే అన్న అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు



సూర్యాపేట టౌన్, జనవరి 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) :ఒక్క కౌన్సిలర్ చేసిన మోసం వలన అవిశ్వాసం వీగిపోయినప్పటికీ నైతికంగా విజయం తమదేనని అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బాలాజీ గార్డెన్స్ లో క్యాంపు నుంచి వచ్చి వారు విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి ఆత్మ గౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం పెట్టామనీ వివరించారు. 18 మంది టీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను వ్యతిరేకించడానికి కారణం కూడా అదే అని అన్నారు కౌన్సిలర్ల 17 రోజుల శ్రమను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వృధా చేశాడని బగ్గుమన్నారు. పెద్ద ఎత్తున బేరం మాట్లాడుకుని వెళ్లిన గండూరి పావని కృపాకర్ చరిత్ర హీనుడిగా మిగులుతాడనీ చెప్పారు. గత నాలుగేళ్లుగా కౌన్సిలర్లకు ఎలాంటి గౌరవం లేదనీ, 15 మంది ఎస్సీ కౌన్సిలర్లు ఉన్నా అన్నపూర్ణకే చైర్పర్సన్ పదవి ఎందుకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పైసాకు, ప్రలోభాలకు లొంగకుండా అవిశ్వాస తీర్మానం నెగ్గించుకుందామని ఆత్మవిశ్వాసంతో ఉంటే మా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ కొట్టారనీ వాపోయారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి అవినీతి పనిలో మా 31 మంది కౌన్సిలర్లము అడ్డు పడుతం అని, వార్డులలో అభివృద్ధి జరగలేదని తాము అవిశ్వాస తీర్మానం పెట్టామని వెల్లడించారు.అభివృద్ధి పనులు జరగడం లేదనీ , ఎలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే పనులు జరుగుతాయో అలాంటి వ్యక్తితోనే తాము క్యాంపుకు వెళ్లామనీ, ఒకే వ్యక్తితో మా 31 మంది కౌన్సిలర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కార్యకర్తలను బెదిరించడం, రాయబారాలు పంపడం చేసినా తాము లొంగలేదనీ,కేవలం డబ్బుతో ఏదైనా చేయవచ్చని జగదీష్ రెడ్డి ఒకే ఒక్క కౌన్సిలర్ను కొన్నడనీ ఆరోపించారు.చైర్పపర్సన్ ఎన్ని ఎత్తులు వేసిన మేమంత కలిసి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.నాలుగేళ్లుగా మంత్రి నిధుల నుంచి ప్రతిపక్షాలకు ఒక్క రూపాయి కూడా రాలేదనీ, నైతికంగా గెలిచిన తాము మరో 10 నెలలు వారు చేసే కుట్రలను అడ్డుకుంటామనీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, బచ్చలకూరి శ్రీనివాస్ గౌరయ్య, ఎడ్ల గంగాభవాని, అనంతుల యాదగిరి, జ్యోతి కరుణాకర్, జహీర్, కక్కిరేణి శ్రీనివాస్, భైరు శైలేందర్, షఫీ ఉల్లా, ఎలిమినేటి అభినయ్, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. కాగా అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

## రామన్నపేట సీఐగా ఎన్. వెంకటేశ్వర్లు



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట సర్కిల్ సీఐగా ఎన్. వెంకటేశ్వర్లు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎల్బీనగర్ సీసీఎస్లో పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న మోతిరాం సీసీఎస్ మల్కాజ్ గిరికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## బడి మానేసిన బాలున్ని, బడిలో చేర్పించిన పారా లీగల్ వాలంటీర్



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : కుటుంబ సమస్యల కారణంగా గత నాలుగు నెలల నుండి బడి మానేసిన బాలున్ని గుర్తించి, బడిలో చేర్పించిన సంఘటన శనివారం బస్వాపురం లో చోటుచేసుకుంది. పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన రాసాల రాజమల్లు అక్టోబర్ 5, 2023 న ఓ కేసులో అరెస్టు అయి జైలులో ఉంటున్నాడు. ఆరోజు నుండి రాజమల్లుభార్య మాధవి, కుమార్తె హన్విక, మరియు కుమారుడు రాసాల ప్రణీత్ (7) లు బస్వాపురం లో అమ్మమ్మగారైన చుక్కల అండమ్మ ఇంటిలో ఉ ంటున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో ప్రణీత్ ను చేర్పించుటకు ఆదార్ కార్డులు, రేషన్ కార్డులు తుక్కాపురం ఇంట్లోనే ఉండిపోవడంతో రాసాల ప్రణీత్ బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇట్టి విషయాన్ని పారా లీగల్ వాలంటీర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా జడ్జి ఆదేశానుసారం రాసాల ప్రణీత్ ను శనివారం బస్వాపురం లోని ప్రాథమిక పాఠశాల లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగయ్య, వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా సభ్యులు మచ్చ ఉ పేందర్, ఉపాధ్యాయులు సైదులు, ప్రణీత్ అమ్మమ్మ చుక్కల అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం నెగ్గింది.. కొత్త చైర్ పర్సన్ ను ఎన్నుకుంటాం

**– బిఆర్ఎస్ కౌన్సిలర్ల వెల్లడి..**




ఆర్మూర్, జనవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మున్సిపల్ లో ఈనెల 4వ తేదీన జరిగిన అవిశ్వాస పరీక్షలో 24 మంది సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ కు వ్యతిరేకంగా చేత–ులెత్తినందున అవిశ్వాసం నెగ్గిందని, కొత్త చైర్ పర్సన్ ను ఎన్నుకోవడానికి జిల్లా కలెక్టర్ తేదీలను ప్రకటించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు ఆకుల రాము, జాహీర్, గంగామోహన్ చక్రు, నాయకులు సుంకరి రంగన్న, రెహమాన్ లు చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలు, కౌన్సిలర్లతో అవిశ్వాసాన్ని కోల్పోయిన మున్సిపల్ చైర్ పర్సన్ వర్గం వారు అవాకులు, చవాకులు చెప్పడం అవాస్తమన్నారు. వాస్తవానికి మున్సిపల్ లో 36 మంది కౌన్సిలర్ ఉండగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ఎక్స్ ఆఫీషియోగా ఓటు హక్కు కల్పించలేదన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియోగా పేరు నమోదు చేసుకొని కౌన్సిలర్లతో పాటు కూర్చొని ఓటు వేశారన్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ ద్వంద వైఖరి అవలంబిస్తూ ఓటమి చెందిన తర్వాత మున్సిపల్ కౌన్సిల్ కు ఏ విధంగా వస్తారన్నారు. టెక్నికల్ గా బలపరీక్ష తేదీ ఖరారు ఉత్తర్వు జారీకావడంలో జాప్యం జరుగుతుందన్నారు. 4 సంవత్సరాల పాలనలో పట్టణాన్ని ఏలాంటి అభివృద్ధి చేయకుండా మున్సిపల్ చైర్ పర్సన్ అధికార దాహంతో వ్యవహరించారని విమర్శించారు. గత మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ కారు గుర్తుతో పోటీ చేసి గెలిచి, కాంగ్రెస్ వంచన చేరి వారితో ఒత్తిడి చేయిస్తున్నారన్నారు.అవిశ్వాసం నెగ్గిందని ఆర్డిఓ, కమిషనర్ ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపిన ప్రతుల కాపీలను ప్రదర్శించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోస్టు ఖాళీ ఉందని ప్రభుత్వం ఏ విధంగా ఉత్తర్వు జారీ చేసిందని వారు ప్రశ్నించారు. ఏడాది కాలవ్యవధి ఉన్న మున్సిపల్ లో కౌన్సిలర్లకు ప్రలోభాలకు గురిచేసి వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గతంలో పండిత్ వినీత పవన్ మంచి వ్యక్తి అని భావించి చైర్ పర్సన్ పదవి ఇస్తే వెన్నుపోటు పొడిచి తగిన గుణపాఠం నేర్పించారన్నారు. అవిశ్వాసం విగిపోయిందని భావిస్తే మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలకు చైర్ పర్సన్ వినీత ఎందుకు హాజరు కాలేదని వారు ప్రశ్నించారు.ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో వినోద్ కుమార్ మీడియా సమావేశంలో అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించడం వాస్తవం కాదా అని వారన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తరులో మాజీ చైర్మన్ అని పేర్కొనడాన్ని వారు ప్రస్తావించారు. ఆర్డీవో పై కాంగ్రెస్ నాయకులతో ఒత్తిడి తీసుకొచ్చి మరో తీర్మానం పంపినట్లు తెలిసిందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వర్గం వారు మద్దతు ఇవ్వాలని కోరుతు కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నును ఇన్చార్జి చైర్మన్ గా బాధ్యతలు ఇచ్చి, చైర్మన్ ను ఎన్నుకోవడానికి తేదీని ప్రకటించాలని కోరారు. మున్సిపల్ విషయంలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని మైనార్టీ నాయకుడు షేక్ మున్నుకు ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వకుండా అడ్డుకుంటే వచ్చే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు మద్దతు ఇవ్వాలా వద్దా అనే విషయం పై ఆలోచిస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఇట్టడి నర్సారెడ్డి, ఇలియాస్, భారద్ రమేష్, లిక్కి శంకర్, వనం శేఖర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, బీఆర్ఎస్ నాయకులు అతిక్, ఖాందేష్ సత్యం పాల్గొన్నారు.

## కోన రఘుపతి తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాడు తప్ప బాపట్ల నియోజవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్న నామన వెంకట శివన్నారాయణ




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :ఈరోజు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశం లో శివన్నారాయణ మాట్లాడుతూ.అభివృద్ధికి – సంక్షేమానికి %౦% సంక్షేమానికి – మౌలిక సదుపాయాలకి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కి తేడా తెలుసా అని ప్రశ్నించారు.నాలుగు రోడ్లు వేసి బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి చేశాను అనటం హాస్యాస్పదంగా ఉంది. నిన్న చిన్నపాటి వర్షానికి ఈ రోడ్ల మీద నీళు నిలబడిన దుస్థితిని, రైల్వే స్టేషన్ రోడ్డు గాని లేదా ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఫైర్ స్టేషన్ కి వచ్చే కాంక్రీట్ రోడ్ల దుస్థితి ఈ ఎమ్మెల్యే మాతో కలిసి పరిశీలించడానికి సిద్ధమా అన్నారు. బాపట్ల నియోజకవర్గం లో ఈయన చెప్పిన విధంగా చూస్తే బాపట్ల మండలం కొండుభోట్లపాలెం 20 సంవత్సరాల క్రితమే అభివృద్ధి చెందిందని, అభివృద్ధి అంటే నాలుగు రోడ్లు కాదని ఆర్థిక పరంగా, వ్యాపార పరంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం అని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం ఏ ఒక్క పరిశ్రమ కూడా స్థాపించడానికి కృషి చేయలేదని ఈయన చేసిన ఎన్నికల వాగ్దానాలు ఏవి కూడా నెరవేర్చలేదని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి తప్ప ఇకడైన చేసింది ఏమీ లేదని, తన కుటుంబాన్ని తన పక్కన ఉన్న నాయకుల్ని అభివృద్ధి చేశాడే తప్ప బాపట్ల నియోజవర్గాని అభివృద్ధి చేసింది లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పట్లో నియోజవర్గ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల పట్టణ నాయకులు ఆరమళ్ళ సుజిత్, షేక్ కరిముల్లా, సయ్యద్ సలీం, చామర్తి కకిషోర్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యులు హాజరు కానందున అవిశ్వాసం వీగి పోయినట్లు ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్




సూర్యాపేట టౌన్,జనవరి 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ పై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ పై అసమ్మతి వర్గం అందించిన దరఖాస్తు మేరకు సెక్షన్ 37 మున్సిపల్ యాక్ట్ ద్వారా ఇచ్చిన నోటీస్ ప్రకారం శనివారం మున్సిపాలిటీ నందు అవిశ్వాస తీర్మానం చేపట్టామన్నారు. చైర్మన్ పై ఉదయం 11.00 గంటలకు, వైస్ చైర్మన్ పై మధ్యాహ్నం 1:00 గంటకు అవిశ్వాస ఓటింగ్ చేపట్టగా ఇరువర్గాల సభ్యులు ఎవ్వరు హాజరు కాకపోవడంతో మరో దఫా ఛైర్మన్ పై అవిశ్వాసానికి మధ్యాహ్నం 3.00 గంటలకు , వైస్ చైర్మన్ పై అవిశ్వాసానికి సాయంత్రం 4.00 గంటలకు అవకాశం ఇచ్చామని అయిన సభ్యులు హాజరు కాలేదని తెలుపుతూ 1965 యాక్ట్ సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ద్వారా అవిశ్వాసం నెగ్గ లేదని కలెక్టర్ వెల్లడించారు. చైర్మన్, వైస్ చైర్మన్ అవిశ్వాస తీర్మానం పై మున్సిపల్ యాక్ట్ ప్రకారం అర్ధ గంట సమయం కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రేవెన్యు ఏ. వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి రెండు నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**– టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి**



హైదరాబాద్ : ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి కేంద్రీయ విద్యాలయం రోడ్ లో పీఎస్ఆర్ యూత్ ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 నుంచి 9వ తేది వరకు పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన బ్రోచర్, టీ షర్ట్స్ ను హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు. టోర్నమెంట్ నిర్వహణకు శ్రీకారం చుట్టిన మహేష్ ని పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు.

## జీళ్ళచెరువు గ్రామంలో మట్టి తవ్వకాలు అక్రమమే.



తప్పకుండా చర్యలు తీసుకుంటాం.జీళ్ళచెర్వు మట్టి అక్రమాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తహసీల్దార్, దేవాలయ కమిటీ ఈవో, ఉన్నతాధికారులు.వేల మెట్రిక్ టన్నుల మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేసినట్లు నిర్ధారించిన అధికారులు. జీళ్ళచెరువు గ్రామ టీఆర్ఎస్ నేత, దేవాదాయ శాఖ అధికారులు, చైర్మన్ ప్రమే–యం పై ఆరా.జరిగిన అక్రమాలపై కాంగ్రెస్ గ్రామ, మండల పార్టీ ఆధ్వర్యంలో వివరించిన నాయకులు

## పైప్ లైన్ వాచర్లు లీకై వృధాగా పోతున్న త్రాగు నీరు నీరు పట్టించుకోని అధికారులు.

**బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ భగీరథ పథకానికి “తూట్లు”.**
**మరమ్మత్తులకు ఆదేశించనీ గ్రామ సర్పంచ్.**
**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే..అధికారుల అలసత్వం.**
**బచ్చోడు గ్రామంలో సుమారు నాలుగు నెలల నుంచి వృధాగా పోతున్న మంచినీరు.**





తెలంగాణం, జనవరి 27,పాలేరు :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్రాగు నీటి సమస్యను పరిష్కరించడానికి ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం ను ప్రారంబించింది. దిని ద్వారా ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని అమలుపరిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలయపాలెం మండలంను నీటి ఎద్దడి కరువు ప్రాంతంగా మొదటి స్థానంలో ఉన్నది. ఇప్పుడు అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సమస్య ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టున్నది, పైప్ లైన్ పలిగి వాచర్లు లీకై నీరు వృధాగా పోతున్నా పట్టించుకునే వారే లేరు.ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటి కి మంచినీటిని సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెడితే అధికారం అండతో ఓ సర్పంచ్ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కరని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.తిరుమలాయపాలెం, మండలం బచ్చోడు గ్రామంలో త్రాగునీటి కొరకు అల్లాడుతున్న జనం.ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో గత నాలుగు నెలలు నుంచి పైప్ లైన్ వాచర్లు లీకై నిరు వృధాగా పోతున్న చూసి చూడనట్లు అధికారులు, వ్యవహరిస్తున్నారు. మరి ఆ గ్రామ సర్పంచ్ మిషన్ భగీరథ పైప్ లైన్ పలిగీ వాచర్లు లీకై నీరు వృధాగా పోతున్నా చూసి చూడనట్లుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.ఒక దిక్కు నీరు లేక ప్రజలు విలవిలలాడుతూ ఉంటే వచ్చే అరకొర నీళ్లలో సగం నీరు పైప్ లైన్ వాచర్లు లీకై వృధాగా పోతున్నాయని, ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నామని ప్రజలనుకుంటున్నారు.పైప్ లైన్ వాచర్లు లీకై ఇన్ని రోజులైనా సంబంధిత అధికారులు గాని గ్రామ సర్పంచ్ గానీ పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా పోతుందని, ఇదంతా సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్నది గనుకనే ప్రజల సమస్యల పరిష్కారించడంలేదని లేకపోతే ఇప్పటికే మరమ్మతులు చేసి నీరు అందించే వారని ప్రజలు అంటున్నారు.

## వైసిపీ నుండి 70మంది టీడీపీ లోకి చేరిక



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ తెలుగు :బాపట్ల మండలం, అప్పికట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం లో వైసిపీ పార్టీ నుండి టీడీపీ లోకి చేరిన పుండ్ల గ్రామం నుండి 10 మంది, ఈతేరు గ్రామం నుండి 10మంది, మర్రిపూడి గ్రామం నుండి 50మంది సుమారు 70మంది 1వ క్లస్టర్ ఇంచార్జ్ ఇనగంటి గాంధీ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కముల సాంబశివరావు, పౌలు, సుబ్బారాజు, మాణిక్యరావు, మహేంద్రనాథ్ చౌదరి, మన్నే సాంబు, అమర్నాథ్, రమేష్ రెడ్డి, దాసరి యోహాను, బడుగు నాగేశ్వరావు, కారుమంచి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## తగ్గించిన అడిషనల్ క్వాంటం ను పునరుద్ధరించాలి




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం బాపట్ల శాఖ డిమాండ్ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా శాఖ అధ్యక్షులు చెరుకూరు సుబ్బారావు అధ్యక్షతన పెన్షనర్స్ డే ఉత్సవం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాపట్ల జిల్లా ఖజానాధికారి శివకామేశ్వరి మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలు తమ దృష్టికి తెస్తే సత్వరం పరిష్కరించుటకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. సభ్యు ల అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. పెన్షనర్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కార్యక్రమాలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అతిథులుగా హాజరైన గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులుకె. నరసింహారెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరించాలని, ఆరోగ్య కార్డులపై క్యాస్ లెస్ ట్రీట్మెంట్ జరిగేటట్లు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గౌరవ అతిథులుగా హాజరైన పొన్నూరు మండల శాఖ అధ్యక్షులు జి. ప్రసాదరావు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జరిగే జిల్లా ధర్నాలను, ఫిబ్రవరి 5న జరిగే రాష్ట్ర ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. నిలుపుదల చేసిన డి డి ఏ బకాయిలను మంజూరు చేయాల్సిన కొత్త డిఏలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చెరుకురు సుబ్బారావు ప్రసంగిస్తూ సత్వర పరిష్కరించాలనికోరారు.ఈ సమావేశంలో పెన్షనర్లను ఘనంగా సన్మానించారు: సన్మాన గ్రహీతలు : జి శివప్రసాద్, ఎన్. దానమ్మ, ఏ. శివాజీ, బక్క ప్రసాదరావు, లక్ష్మీ సరోజిని, గొట్టి కళ్యాణ్ రావు, ఎం. రవీంద్రనాథ్ వర్మ, టి.సరోజిని గద్దం ఏలియా, తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు షేక్ జిలాని, రేపల్లె మండల శాఖ అధ్యక్షులు జే సుబ్బారావు, చెరుకు మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, నగరం అధ్యక్షులు వై. సీతాపతి, చిన్నగంజాం అధ్యక్షులు నాగేశ్వరరావు, కర్లపాలెం అధ్యక్షులు రమేష్, ఆర్టీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి ఆకలి తీర్చడమే మా లక్ష్యం

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 445 వ రోజున బాపట్లకు చెందిన తోట రాగ స్వాతి 17వ వర్ధంతి సందర్భంగా నంచారయ్య కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 340 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగసా-




 స్వాములు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు..

# వైసిపీ లో అలజడి టిడిపి లో చేరికల సందడి



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ తెలుగు :బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల మండలం వెస్ట్ బాపట్ల, సుబ్బారెడ్డి పాలెం రెడ్డి సామజిక వర్గానికి చెందిన సుమారు 13మంది మహిళలు,29మంది పురుషులు మొత్తం 42మంది వైసిపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ లి వేగేశన నరేంద్ర వర్మలి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపీ అరాచక పాలన పై ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడారన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

# పిల్లలమర్రి శివాలయాలను సందర్శించిన హైకోర్టు జడ్జ్




సూర్యాపేట టౌన్,జనవరి 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని చారిత్రక శివాలయాలను హైకోర్టు జడ్జ్ పుల్ల కార్తీక్ శనివారం సందర్శించారు. ఎరకేశ్వర, నామేశ్వర, త్రికుటాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గుంత రాజగోపాల్, జూనియర్ సివిల్ జడ్జ్ జే ప్రశాంతి, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డిఓ కృష్ణయ్య, డిఎస్పి నాగభూషణం, సీఐ అశోక్, రూరల్ ఎస్సై సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్, శివాలయాల కమిటీ చైర్మన్ బిక్షం , సిబ్బంది ఉన్నారు.

# ఆడుదాం ఆంధ్ర మహిళల షటిల్ పోటీల విజేత గూడూరు జట్టు హెూరాహెూరీగా సాగుతున్న క్రీడలు



గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరులోని హెచ్ డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా నిర్వహించిన మహిళల షటిల్ పోటీలలో గూడూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీలలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి ఐదు జట్లు పాల్గొన్నాయి. గూడూరు జట్టు అంషద్ ఫర్హీన్, భవ్య ప్రథమ స్థానం, వాకాడు మండల జట్టు ద్వితీయ స్థానం, కోట మండల జట్టు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. గూడూరు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు గెలుపొందిన జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. పీడీలు శివ కుమార్, కరీముల్లా, వెంకట్, శశికళ, ప్రసాద్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు పత్తికొండ పర్యటనను విజయవంతం చేయండి శ్రీమతి కోట్ల సుజాతమ్మ

ఆలూరు జనవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ. ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు,నియోజకవర్గ అన్ని విభాగాల పరిశీలకులు మాజీమంత్రి వర్యులు పెద్దలు పల్లె రఘునాథరెడ్డి చంద్రబాబు రా-కదలిరా అనే కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తారీకున అనగా ఆదివారం పత్తికొండ పట్టణానికి విచ్చేయనున్న సందర్భంగా వారి పర్యటనను తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ కలసి విజయవంతం చేయాలని నియోజకవర్గ స్థాయిలో వాహనాలు అన్ని సిద్ధంచేసి కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి ఆలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆఫీస-ంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి రా-కదలిరా కార్యక్రమ పరిశీలకులు,రాష్ట్ర నాయకులు గంజె నాగరాజు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రఘు ప్రసాద్ రెడ్డి, ఆలూరు తాలూకాతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుయువత, ఐ టి డి పి, టీఎన్ఎస్ఎఫ్, టి ఎన్ టి యు సి,నందమూరి,నారా,కోట్ల అభిమానులు,తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధసంఘాల నాయకులు వారి టీమ్ అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.





# పత్తికొండలోనేడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగు రా కదలిరా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్.

ఆలూరు జనవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్: నేడు డివిజన్ కేంద్రమైన పత్తికొండకు మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగు రా కదిలి రా కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ప్రతి తెలుగుదేశం నాయకుడు కార్యకర్త అభిమాని దండులా కదిలి రావాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదిలి రా కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులను చేరవేయుటకు వాహనాలు సిద్ధం చేశాం ఉదయం 10 గంటలకు ఆలూరు పట్టణం చేరుకుంటే అక్కడనుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను అభిమానులను వాహనాలలో తీసుకొని పత్తికొండకు బయలుదేరవచ్చని ఆయన అన్నారు. కావున ప్రతి తెలుగుదేశం అభిమాని నాయకుడు కార్యకర్త ఒక సైనికుడిలా కదిలి ఆలూరు చేరుకొని అక్కడి నుండి పత్తికొండకు బయలుదేరి పత్తికొండలో జరుగు రా కదిలిరా కార్యక్రమాన్ని



జయప్రదం చేసి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించుకుందామని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : ది..27.01.2024 నా అనగా నిన్నటి రోజున బాపట్ల జిల్లా, బాపట్ల టౌన్ శ్రీలంక రోడ్డు లో వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఈరోజు బాపట్ల మండలం పరిధిలోనీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టంగా మొదలుపెట్టిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత పథకం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆసరా పథకానికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎంతగానో ప్రేమించి నన్ను ఎమ్మెల్యే గెలిపించి అదేవిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నాము. మరోసారి మనమందరం వైసిపికి ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం గెలిపించుకొని మన పథకాలు నిత్యము ఇలా కొనసాగించుకుందాం మాట తప్పని మన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన నవరత్నాలను సమర్ధవంతంగా అమలు చేసినారు కనుక ప్రజలు విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మరల మనం జగన్ సీఎం గా



గెలిపించుకోవాలని హితో పలికినారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కోన రఘుపతిని గజమాలతో సత్కరించారు బాపట్ల మండలం నుండి ప్రజలు ఈ కార్యక్రమానికి వేలాదిగా సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# సూర్యాపేట డి పి.ఆర్. ఓ నిరంకుశ వైఖరికి నిరసనగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

సూర్యాపేట టౌన్,జనవరి 27 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం లో ఈరోజు జరిగిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి పత్రికా విలేకరులను, ఎలక్ట్రానిక్ మీడియాలో కొందరిని అనుమతించి మరి కొందరికి ప్రవేశం లేదంటూ జిల్లా డిపిఆర్వో స్థానిక వర్కింగ్ జర్నలిస్టు లకు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక రైతు బజార్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్టు లు బంటు క్రిష్ణయ్య, పాల్వాయి రవీందర్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన సూర్యాపేట వర్కింగ్ జర్నలిస్టు లు.... జర్నలిస్టు ల మధ్య చిన్న, పెద్ద అంటూ విభేదాలు క్రుష్టిస్తున్న డిపిఆర్ వో పై చర్యలు చేపట్టాలని త్వరలోనే సిఎం రేవంత్ రెడ్డి కి సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే గుంటగండ్ల జగదీష్ రెడ్డి కి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ



రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి వినతిపత్రం అందజేస్తామని, సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వాలని, కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు అందరూ కలిసి నిరసన వ్యక్తం చేయాలని వారు తెలిపారు.

# వికసిత్ భారత్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు




గూడూరు, వాస్తవ తెలంగాణ :కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు రూపొందించిన వికసిత్ భారత్ పై అవగాహన కల్పించాలని గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. శనివారం గూడూరులోని మున్సిపల్ కార్యాలయం వద్ద అధికారులతో కలిసి వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు హాజరై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పొదుపు మహిళలు కేంద్ర పథకాలను ఇంటింటికి వెళ్లి



అవగాహన కల్పించాలన్నారు అనంతరం వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాని మోదీ కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకం, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పథకం యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఔషది తదితర పథకాల పై ఆ ప్రాంత ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి గుంజు శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావు, బిజెపి నాయకులు సురేష్,గాలి ప్రకాష్ నాయుడు,, మున్సిపల్ సిబ్బంది, పొదుపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ఆలూరులోశ్రీ శ్రీ దేవమ్మ అవ్వనూతన ఆలయ నిర్మాణానికి 30 వేల ఆర్థికసహాయం చేసిన చిప్పగిరి విరుపాక్షి.





ఆలూరు జనవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్: శనివారంరోజు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలో ఆలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జిబి విరుపాక్షిబి శ్రీ దేవమవ్వ ఆలయ నిర్మాణానికిబి 30వేలరూపాయలు ఇవ్వడం జరిగింది ఆలూరు గ్రామ పెద్దలు వచ్చి అన్న ఆలయ నిర్మాణం కొరకు మీ వంతు సహాయం అందించవలసిందిగా కోరడమైనది అడిగిన వెంటనే స్పందించి మీ గ్రామానికి వచ్చి ఇస్తానని తెలపడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం. శ్రీదేవమ్మ అవ్వ ఆశీస్సులు ఉండాలని మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ గ్రామ పెద్దలు ఆశీర్వదించడం జరిగిందిబి గ్రామ పెద్దలుశ్రీ దేవమ్మ అవ్వ ఆలయంగ్రామ పెద్దలు, చిట్టి(చిన్న ఈరన్న),ప్రతాప్, ఈరప్ప,బంగ్లా ఈరప్ప,మేకల నీలకంఠ, వడ్డే వనుర్,సొంశేకర్ గౌడ్,సందులో మధు తదితరులు పాల్గొన్నారు ఆలయాల నిర్మాణం కొరకు హైందవ ధర్మం నీ వృత్తిగా భావించుకొని నిర్మాణాల కొరకు నువ్వు చేస్తున్న సహాయం ఈ నియోజకవర్గంలో ఏ ఒక్క నాయకుడు చేయలేదు అని ఆలయ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

# వైసిపి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఎప్పుడు విడుదల చేస్తారు తెలపండి. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్.

ఆలూరు జనవరి 27 వాస్తవ తెలంగాణ న్యూస్:- నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నో గొప్పలు చెప్పుకున్నారు, అయితే సంవత్సరం గడిచి ఫిబ్రవరి నెల వస్తున్నా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు ఇది ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడం కాదా అని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆయన ఆలూరు పట్టణంలోని కూలీలతో కలిసి మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం పై కూలీలకు అవగాహన కల్పించారు. వైయస్సార్ ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇంతవరకు గ్రామాలలో అభివృద్ధి పనులు శూన్యం అని అన్నారు. గ్రామపంచాయతీ అధీనంలో గ్రామ అభివృద్ధి చేయడానికి సర్పంచులు సుముఖంగా ఉన్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ స్వలాభానికి ఖర్చు చేసి గ్రామాభివృద్ధి కుంటుపడే విధంగా చేసింది అన్నారు. కావున ప్రజలు అప్రమత్తమై రాబోవు ఎన్నికలలో



తెలుగుదేశం పార్టీ ని గెలిపించుకొని గాంధీ మహాత్ముడు కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించుకుందామని ఆయన ఓటర్లకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం యొక్క చర్యల గురించి తెలియజేశారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత పాలకులు తమ పదవులు కాపాడుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు కానీ పేద బడుగు బలహీన వర్గాల వారు ఎన్ని ఇబ్బందులకు గురవుతున్నారు వారికి ఇప్పుడు పట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028